# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 24-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 30 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## యూట్యూబర్ సన్నీ యాదవ్‌పై లుక్ అవుట్ నోటీసు

యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్ సన్నీ యాదవ్‌పై సూర్యాపేట పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీచేశారు. బైక్ రైడర్ అయిన సన్నీ యాదవ్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. జిల్లాలోని నూతన్‌కల్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 5న అతడిపై కేసు నమోదైంది. ప్రస్తుతం అతడు విదేశాల్లో ఉన్నాడు.



## రాజస్థాన్ పై సన్ రైజర్స్ ఘనవిజయం

- ఉప్పల్ స్టేడియంలో బౌండరీల వర్షం
- భారీ స్కోర్లు నమోదైన మ్యాచ్ లో ఎస్ఆర్ హెచ్ విజేత
- రాజస్థాన్ పై 44 పరుగుల తేడాతో గెలిచిన సన్ రైజర్స్

హైదరాబాద్,మార్చి23,(నిజం చెపుతాం) ఐపీఎల్2025లో సన్ రైజర్స్ హైదరాబాద్ విజయంతో శుభారంభం చేసింది. నేడు రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన భారీ స్కోర్ల మ్యాచ్ లో సన్ రైజర్స్ జట్టు 44 పరుగుల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్ హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 286 పరుగుల రికార్డు స్కోరు నమోదు చేసింది. ఇషాన్ కిషన్ (106 నాటౌట్) అద్భుత సెంచరీ సాధించడం ఇన్నింగ్స్ హైలైట్ గా నిలిచింది. ట్రావిస్ హెడ్ (67), క్లాసెన్ (34), నితీశ్ కుమార్ రెడ్డి (30), అభిషేక్ శర్మ (24) దూకుడుగా ఆడారు. అనంతరం, 287 పరుగుల ఛేజింగ్ లో రాజస్థాన్ రాయల్స్ కూడా ఏమాత్రం తగ్గేదే లే అన్నట్టుగా పోరాడింది. చివరికి 20 ఓవర్లలో 6 వికెట్లకు 242 పరుగులు చేసింది. ఓ దశలో ఇంపాక్ట్ ప్లేయర్ సంజు శాంసన్, వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ ధ్రువ్ జురెల్ క్రీజులో ఉన్నంత సేపు రాజస్థాన్ రాయల్స్ సంచలన విజయం సాధించేలా అనిపించింది. ఓ దశలో 50 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన రాజస్థాన్ జట్టును వీరిద్దరూ ముందుండి నడిపించారు. 4వ వికెట్ కు ఏకంగా 111 పరుగులు జోడించి సన్ రైజర్స్ ను భయపెట్టారు.

## తెలంగాణ ప్రజలు కష్టాల ఊబిలో చిక్కుకున్నారు

### మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే
- అయోధ్య తలంబ్రాల పేరిట రేషన్ బియ్యం వంచి గెలిచిన్రు బండి సంజయ్
- ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ తలపించడమా..?
- ప్రతి రోజూ కేసీఆర్ను తలుచుకుంటున్నారు
- కాంగ్రెస్, పార్టీ మోసాల గురించి చెప్పనక్కరలేదు
- నవ్విపోదురుగాక నాకేంటి సిగ్గు అన్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వం తీరు
- అధికారం కోసం అక్షరాలా 420 అబద్దపు హామీలిచ్చింది



కరీంనగర్ మార్చి23,(నిజం చెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణ ప్రజలు కష్టాల ఊబిలో చిక్కుకున్నారు. ఈ భూమికి జానెడున్నోడి మోసపూరిత మాటలు సమ్మి గెలిపించినందుకు ప్రతిక్షణం బాధపడుతూనే ఉన్నారని, కేసీఆర్ ఉప్పుడే బాగుందని, ప్రతి రోజూ కేసీఆర్ను తలుచుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ 24 ఏళ్లు పూర్తిచేసుకుని 25వ ఏడులోకి అడుగుపెట్టబోతున్నదని, ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిస్థితి గురించి చెప్పుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యకర్తలతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీపైనా, రేవంత్ రెడ్డిపైనా, బీజేపీపైన విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఉద్యమం మొదలుపెట్టిన సందర్భాన్ని గుర్తుచేశారు. బీజేపీ, బండి సంజయపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అరాచకాలను చూసి ప్రజలు తట్టుకోలేకపోతున్నారని, కేసీఆర్ పాలన ఉండే బాగుండని, మళ్ళీ కేసీఆర్ పాలన వస్తేనే తమ బతుకులు బాగుపడతాయని కా ంటున్నారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందేనని విమర్శించారు. వీళ్లలో ఒక్కరు మంచోళ్లు, మిగతావాళ్లు లంగలు అన్నట్టు కారని, ఇద్దరూ ఇద్దరేనని వ్యాఖ్యానించారు. బీజేపీ 1998 నుంచి గతతెలంగాణను మోసం చేస్తోందని, ఇక కాంగ్రెస్, పార్టీ మోసాల గురించి చెప్పనక్కరలేదని. ఏండ్లుగా మోసమేనని అన్నారు. 2014 ఎన్నికల సందర్భంగా మోదీ ప్రతి ఒక్కరి ఖాతాలో రూ. 15 లక్షల చొప్పున వేస్తానని అన్నారని, మరి మీ ఖాతాల్లోకి రూ.15 లక్షలు వచ్చినయా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. రూ.15 లక్షలు కాదు కదా.. కనీసం 15 రూపాయలు ఇయ్యకపోయినా కరీంనగర్లో బీజేపీకి ఓట్లు మాత్రం బాగనే గుర్తుతున్నరని వ్యాఖ్యానించారు. అంతేగాక ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలిస్తానని మోదీ చెప్పిండని, మరి 11 ఏళ్లలో 22 కోట్ల ఉద్యోగాలు రావాలని, మరే వచ్చినయా అని ప్రశ్నించారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మభ్యపెడుతున్నాయి



### - స్టాలిన్ పై బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఫైర్

- డీలిమిటేషన్ వల్ల దక్షిణాదికి అన్యాయం జరుగుతుందన్న స్టాలిన్
- ప్రాంతీయత పేరుతో స్టాలిన్ కుట్రలు చేస్తున్నారన్న లక్ష్మణ్

ఈ రెండు పార్టీలు ప్రజలను మభ్యపెట్టి రాజకీయ ప్రయోజనాలను సాధించేందుకు యత్నిస్తున్నాయి

హైదరాబాద్,మార్చి23,(నిజం చెపుతాం) కేంద్ర ప్రభుత్వం చేపట్టాలనుకుంటున్న డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని తమిళనాడు సీఎం స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఇదే అంశంపై స్టాలిన్ అధ్యక్షతన నిన్న చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీకి పలువురు సీఎంలు, కీలక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ... ప్రస్తుత జనాభా ప్రాతిపదికన లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే... సొంత దేశంలోనే రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మనం బతకాల్సి ఉంటుందని చెప్పారు. ఈ నేపథ్యంలో స్టాలిన్ పై బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దక్షిణాది రాష్ట్రాల పేరుతో స్టాలిన్ ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ కేంద్రంలోని బీజేపీని విమర్శిస్తున్నారని... ప్రాంతీయత పేరుతో కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇదే సమయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కూడా లక్ష్మణ్ మండిపడ్డారు. ఈ రెండు పార్టీలు ప్రజలను మభ్యపెట్టి రాజకీయ ప్రయోజనాలను సాధించేందుకు యత్నిస్తున్నాయని విమర్శించారు.

## బీఆర్ఎస్ దొంగ నోట్లను ముద్రించింది


- లిక్కర్ దొంగలంతా ఒకే చోట జమై మోదీపై దక్షిణాది పేరుతో డ్రామాలాడుతున్నరు
- 6 గ్యారంటీలపై ప్రజలను మోసం చేశారు
- ఇంకా 16 లక్షల మంది రైతులకు రుణమాఫీ కానేలేదు
- రుణమాఫీ పూర్తయ్యిందని ప్రకటించం సిగ్గు చేటు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



కరీంనగర్ , మార్చి23,(నిజం చెపుతాం)కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. "స్టాలిన్ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఆల్రెడీ లిక్కర్ స్కాం చేసి జైలుకు పోయింది. వీళ్లంతా కలిసి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతూ మోదీ ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నారు"అని దుయ్యబట్టారు. వాళ్లంతా దేశ జీడీపీకి, పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి లింకు పెట్టడంపై మండిపడ్డారు. "

## తెలంగాణ స్పీకర్ కు సుప్రీంకోర్టు నోటీసులు

- కాంగ్రెస్ లో చేరిన పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- వారిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు బీఆర్ఎస్ ఫిర్యాదు
- స్పీకర్ స్పందించడంలేదంటూ సుప్రీంకోర్టులో పిటిషన్



హైదరాబాద్,మార్చి23,(నిజం చెపుతాం) తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు సుప్రీంకోర్టు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో ఏం చర్యలు తీసుకున్నారో తెలపాలంటూ గతంలోనూ నోటీసులు ఇచ్చింది. ఇందుకు సుప్రీంకోర్టు గడువు కూడా విధించింది. 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. ప్రజలు కారు గుర్తుపై గెలిపించాక పార్టీ మారడం వారి నమ్మకాన్ని వమ్ము చేయడమేనని బీఆర్ఎస్ విమర్శించింది.దీనిపై బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.


## కరీంనగర్‌లో కేటీఆర్ కాన్వాయ్‌లో అపశృతి

- కానిస్టేబుల్ పద్మజను ఢీకొన్న బీఆర్ఎస్ కార్యకర్త శ్రీకాంత్ బైక్
- పద్మజను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిన పార్టీ శ్రేణులు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కరీంనగర్ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన కాన్వాయ్‌లో అపశృతి చోటుచేసుకుంది. విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ పద్మజను పార్టీ కార్యకర్త శ్రీకాంత్ బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె కాలు విరిగింది. వెంటనే పార్టీ శ్రేణులు ఆమెను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేటీఆర్ ఆరా తీశారు. పద్మజకు వెంటనే మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు.

## పారిశ్రామిక వాడలో విషాదం



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని కుషాయిగూడ పారిశ్రామిక వాడలో విషాదం చోటుచేసుకుంది. శనివారం సాయంత్రం చెత్త కుప్పలో పేలుడు సంభవించింది. ఓ కార్మికుడు ట్రాక్టర్ లోకి చెత్త ఎత్తుతుండగా అకస్మాత్తుగా పేలుడు జరిగింది. ఈ ఘటనలో సాదక్ నాగరాజు అనే కార్మికుడు అక్కడికక్కడే చనిపోయాడు. రోడ్డు పక్కనే చోటుచేసుకున్న ఈ ఘటనతో పాదాచారులు, స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. నాగరాజు మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# నిమ్మకాయ చిన్న రాజప్ప తెలుగుదేశం పార్టీ మనోభావం వ్యక్తపరిచారు..



కాకినాడ జిల్లా పెద్దాపురం నిజం బ్యూరో( రామరాజు) మార్చి 23 :కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందుందని పెద్దాపురం ఎమ్మెల్యే, హోంశాఖ మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ లాగా కాకుండా రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధితోపాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేశారని రాజప్ప పేర్కొన్నారు.

# ఏపీ లో దేశంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం

**- ఓకే చెప్పిన ఐసిసి ఛైర్మన్ జైషా**

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (అమరావతి): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఈ క్రమంలోనే అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మించాలని సంకల్పించింది. ఈ స్పోర్ట్స్ సిటీలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం నిర్మించనున్నారు. దీనికి సంబంధించి కీలక అప్ డేట్ వచ్చింది. అమరావతి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియానికి ఐసీసీ అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. విజయవాడ ఎంపీ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఛైర్మన్ కేశినేని చిన్ని ఈ విషయాన్ని వెల్లడించారు. అమరావతిలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియానికి ఐసీసీ ఛైర్మన్ జైషా అనుమతి ఇచ్చినట్లు కేశినేని శివనాథ్ వెల్లడించారు. రెండు నుంచి రెండున్నర ఏళ్ల లోపల పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో క్రికెట్ అభివృద్ధికి బీసీసీఐ సహకారం అందిస్తుందని కేశినేని చిన్ని వివరించారు. మరోవైపు రాష్ట్రంలోని రెండు క్రికెట్ అకాడమీలు ఏర్పాటు చేయనున్నట్లు కేశినేని చిన్ని తెలిపారు. విజయనగరం, మూలపాడులో క్రికెట్ అకాడమీలను పెడుతున్నట్లు వివరించారు. ఇక విశాఖపట్నంలోని ఏసీఏ – వీడీసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో రెండు నెలల్లోనే మౌలిక వసతులను మెరుగుపరిచినట్లు తెలిపారు. ఐపీఎల్ మ్యాచ్‌ల తర్వాత స్టేడియంలోని ఎలివేషన్ పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఏటా 30 మైదానాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కేశినేని చిన్ని వివరించారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం 750 ఎలక్ట్రికల్ బస్సులు మంజూరు చేసిందని విజయవాడ ఎంపీ తెలిపారు. అన్ని ప్రాంతాల్లోనూ ఈ ఎలక్ట్రికల్ బస్సులు నడుస్తాయని తెలిపారు. మనదేశంలో ప్రస్తుతం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ అంతర్జాతీయ స్టేడియం.. దేశంలోనే అతిపెద్ద స్టేడియంగా గుర్తింపు పొందింది. అయితే ఈ స్టేడియాన్ని మించేలా లక్షా 32 వేల సీటింగ్ సామర్థ్యంలో అమరావతిలో అంతర్జాతీయ స్టేడియం నిర్మించాలని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రణాళికలు రచిస్తోంది. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి అమరావతిలో 60 ఎకరాల భూమిని కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని ఏసీఏ కోరుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిలో 200 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ నిర్మించాలని ప్రణాళికలు రచిస్తోంది. అందులోనే అమరావతి స్టేడియం నిర్మించాలని ఏసీఏ ఉద్దేశం.



# విద్యారంగం సమ్యసలు పరిష్కారానికై భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలి

**- ఎస్ ఎఫ్ ఐ మాజీ జిల్లా కార్యదర్శి టి. రాజా పిలుపు.**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 23 :కాకినాడ:భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా విద్యా ౦-వైజ్ఞానిక శిక్షణ తరగతులలో భాగంగా 2రోజు కచ్చేరి పేట యూటీఎఫ్ హోమ్ లో జిల్లా గ్లర్స్ కన్వీనర్ చిన్ని అధ్యక్షతన ప్రారంభం మయ్యాయి.ముందుగా భగత్ సింగ్,రాజ్ గుర్ ,సుఖదేవ్ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రం పటానికి ఎస్ ఎఫ్ ఐ మాజీ జిల్లా కార్యదర్శి టి.రాజా పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి విద్యార్థులు పోరాడాలి అనీ పిలుపు ఇచ్చారు.భగత్ సింగ్ చిన్నతనం నుండి దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాల్లో పాల్గొన్నారు అని 23ఏళ్ళ వయస్సులో దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన యోధుడు భగత్ సింగ్ అని మరి కోద్ది క్షణంలో బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీస్తుందని తెలిసిన పుస్తకాలు చదివేవారు అని అన్నారు.నేటి విద్యార్థులు, యువకులు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలు పై పోరాడాలి అనీ పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరిబాబు, జిల్లా నాయకులు లోవరాజు, అరుణ్, గోపాల్ కృష్ణ, జైరాం,వంశి, మణికంఠ, అబ్దుల తదితరులు పాల్గొన్నారు.

# హిజ్రా దీపుని చంపినవాడిని కఠినంగా శిక్షించాలని ట్రాన్స్జెండర్ల ధర్నా

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 23:-అనకాపల్లిలో ఇటీవల దారుణంగా హత్యకు కాబడిన హిజ్రా దీపును చంపిన వాడిని దారుణంగా శిక్షించాలని కోరుతూ కాకినాడలో ఉన్న బాలాజీ చెరువు సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. దీపు ఆత్మకు కొవ్వొత్తి వెలిగించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ లీడర్ పండు మాట్లాడుతూ అనకాపల్లిలో హిజ్రా దీపుని కాకినాడ నడకుదురు గ్రామానికి చెందిన దుర్గా ప్రసాద్ (బన్నీ) అనే వ్యక్తి దారుణంగా చంపారన్నారు. అతనికి ముందు తరాలు వెనుక గుర్తుంచుకునేలా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఐదు రాష్ట్రాలకు చెందిన ట్రాన్స్ జెండర్లు తమకు మద్దతు ఇచ్చారన్నారు. తమ రక్షణకు చట్టం తీసుకువచ్చినా అది ఇంతవరకు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బన్నీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కుమారి నాయకమ్మ, పండు నాయక్, సర్ప కన్యా నాయక్, జనసేన జాహ్నవి తదితరులు పాల్గొన్నారు. సమాజానికి, కుటుంబానికి, బంధుమిత్రులకు దూరంగా బతుకుతున్నామని, మా డబ్బు, మా ప్రేమా, మనసును, శరీరాన్ని వాడుకుని మమ్మల్ని వదిలేస్తున్నారంటూ నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 300 మంది ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు. ఈ ధర్నాకు జనసేన వీర మహిళలతో పాటు చేంజెస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు మద్దతు ప్రకటించారు. అంతకుముందు కాకినాడ భానుగుడి సెంటర్ నుండి బాలాజీ చెరువు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.



# కాకినాడలో ఆరో దప సిఎంఆర్ చేక్కులు పంపిణీ







కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 23 :-కాకినాడ లో ఆరో (6) దఫా 6గురికి సుమారు 12 లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కాకినాడ రూరల్ ఎంఎల్ఏ శ్రీ పంతం నానాజీ .కాకినాడ గుడారిగుంట లో గల కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ కార్యాలయం వద్ద రూరల్ నియోజకవర్గం పరిధిలో గల 6 గురు కి 11 లక్షల 97వేల 673 రూపాయలు ముఖ్య మంత్రి సహాయనిది ద్వారా మంజూరు అయిన చెక్ లను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ గారి చేతుల మీదుగా లబ్ధిదారులు (చంపతి సత్యవతి, కంటిపూడి వెంకట రత్నం, చిక్కాల రాజేశ్వరి, పెంకే వరలక్ష్మి, దేవిశెట్టి వెంకటేష్) లకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృధికి పెద్ద పీట వేస్తూ, గత ప్రభుత్వ పనితీరు వల్ల ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్న కూడా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో కనుమరుగు కానున్న మూడు గ్రామీణ బ్యాంకులు




**- సప్తగిరి గ్రామీణ బ్యాంక్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, చైతన్య**

గోదావరి బ్యాంకులు.. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో విలీనం..

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (అమరావతి): కేంద్ర ప్రభుత్వం మరోసారి బ్యాంకుల విలీనానికి తెర లేపింది. ఈసారి ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను విలీనం చేస్తోంది. ఒకే రాష్ట్రం, ఒకే గ్రామీణ బ్యాంక్ అనే నినాదంతో ఈ విలీన ప్రక్రియను చేపడుతుతోంది. బ్యాంకుల విలీనంతో ఆంధ్రప్రదేశ్ లోని మూడు గ్రామీణ బ్యాంకులు అదృశ్యం కానున్నాయి. ప్రస్తుతం కెనరా బ్యాంకు ఆధీనంలోని గ్రామీణ వికాస్ బ్యాంకులోకి ప్రస్తుత మూడు గ్రామీణ బ్యాంకులూ విలీనం కానున్నాయి. ఇక ఈ మూడు గ్రామీణ బ్యాంకుల ఖాతాదారులు ఇకపై గ్రామీణ వికాస్ బ్యాంకు ఖాతాదారులుగా తమ ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో మిగతా 3 బ్యాంకులు విలీనమవుతాయి. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ పేరిట అకౌంట్ కొనసాగుతుంది. మిగిలిన సేవలన్నీ కొనసాగుతాయి. ఈ విలీనానికి కసరత్తు దాదాపు పూర్తి అయ్యింది. కేంద్ర ఆర్థిక మంత్రి ఆమోదం ఒక్కటే మిగిలింది. ఒకటి, రెండు నెలల్లో విలీన ప్రక్రియ పూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తుల వారికి రుణాలు, ఇతర సౌకర్యాలను అందించే లక్ష్యంతో అర్ ఆర్ బి చట్టం, 1976 కింద గ్రామీణ బ్యాంకులను ఏర్పాటు చేశారు.

# బాపట్ల జిల్లా పోలీస్ శాఖలో ఉగాది పురస్కారాలకు ఎంపికైన పలువురు అధికారులు.

బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహించే 12 మందికి ఉగాది పురస్కారాలను ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ తిరుపతి పాండురంగ విఠలేశ్వర్ కి ఉత్తమ సేవా పథకం, బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు కు మహోన్నత సేవా పథకం, సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, అడ్మిన్ ఆర్.ఐ షేక్. మౌలుద్దీన్ లకు సేవా పథకాలు వచ్చారు. బాపట్ల జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 7 గురు పోలీస్ సిబ్బందికి సేవా, ఒకరికి ఉత్తమ సేవా పథకాలు వరించాయి...

# సర్వే జరుగుతున్న తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యేనల్లమిల్లి

**- బలభద్రపురంలో క్యాన్సర్ నిర్ధారణ కోసం సర్వే జరుపుతున్న వైద్య అధికారులను కలసిన ఎమ్మెల్యే**

**- పరిస్థితి తీవ్రతను తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం**

**- పూర్తి స్థాయి నివేదికలు వచ్చే వరకు అధికారులు నిర్ణయానికి రావద్దు**

**- సరైన విధానంలో నిర్ధారణ జరపకుండా నివేదికలు ఇవ్వడం ద్వారా ప్రభుత్వాన్ని తప్పు దారి పట్టించడం పట్ల ఆగ్రహం**







నిజం చెపుతాం న్యూస్:బిక్కవోలు ప్రతినిధి,మార్చి:23తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలోని బలభద్రపురం గ్రామంలో జరుగుతున్న వైద్య బృందాలు ఆధ్వర్యంలో కాన్సర్ సర్వే సందర్బంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూబలభద్రపురంలో క్యాన్సర్ ప్రమాదం గురించి నేను అసెంబ్లీలో లేవనెత్తడం తదనుగుణంగా ముఖ్యమంత్రి కార్యాలయం, ఆరోగ్య శాఖా మంత్రి స్పందించడం జరిగింది.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మెడికల్ టీమ్ లు ఇక్కడకు వచ్చి ఇంటింటి సర్వే చేస్తున్నారు. జిల్లా హెల్త్ అధికారులు ఇక్కడ 6 కేసులు మాత్రమే ఉన్నాయని కమీషనర్ హెల్త్ కి సమాచారం ఇవ్వడం, వారు నాకు కాల్ చేసినపుడు అధికారులు పి హెచ్ సి ల సమాచారం మాత్రమే చెపుతున్నారు.అని నేనే పదిహేను కుటుంబాలను పరామర్శించాను అని నేను చెప్పడంతో కమీషనర్ తక్షణం హెల్త్ బృందాలను పంపడం జరిగింది.కాకపోతే నిన్న సర్వే జరిగిన తీరు లోపభూయిష్టంగా ఉంది. సామాన్యులకు అర్ధం కాని ప్రశ్నలు అడగటం వలన ఏం ఉపయోగం లేదు.అని నిన్న వైద్యాధికారులు పూర్తిగా గ్రామంలోకి వెళ్ళలేదు.ఆంకాలజిస్టుల సపోర్టు లేకుండా మెడికల్ స్టాఫ్ ఎంతమందికి క్యాన్సర్ వ్యాధి ఉందో ఎలా నిర్ధారించగలరు,నిన్న రాత్రి ప్రభుత్వం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. ఇక్కడ నుండి 23 కేసులే నమోదు అయ్యాయి 50% సర్వే పూర్తయిందని సమాచారమ ఇవ్వడంతో వారు ఇక్కడ సీరియెస్ నెస్ లేదనే అభిప్రాయానికి వచ్చారు.ఈరోజు నేను ఇక్కడకు వచ్చి అధికారులను అడిగితే ఆరోగ్యశ్రీ డేటా మాత్రమే తీసుకున్నాం అని చెపుతున్నారు. ఎంతమంది ఆరోగ్యశ్రీ వాడుతున్నారు. ఎంతమంది నగరాలకు వెళ్ళి ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారో తెలుసుకోవాల్సిన అవసరం లేదా.ఇక్కడ నాయకులే 60 మంది భాధితుల లిస్టు చెపుతా ఉంటే అవేం పరిశీలించకుండా అధికారులు 23 కేసులే అని ఎలా చెపుతున్నారు.వైద్య అధికారులు ప్రతీ ఇంటికి వెళ్ళినపుడు మాత్రమే సమగ్రమైన నివేదిక వస్తుంది. స్క్రీనింగ్ టెస్టులు జరుగకుండా రోగ నిర్ధారణ ఎలా జరుగుతుంది.ప్రాధమిక స్థాయి నివేదికలను బట్టి అంచనాకు రావద్దని అధికారులను కోరుతున్నాను. పూర్తి స్థాయి నివేదికలు రావడానికి ఐదారు రోజులు పడుతుంది. ఈలోగా అంచనా వేసి విషయాన్ని ప్రక్కదారి పట్టకుండా చూడమని కోరుతున్నాను.డెత్ సర్టిపికెట్ లో నమోదైన కారణాలు, ఆరోగ్యశ్రీలో చికిత్సలు, ప్రభుత్వాసుపత్రిలో వైద్యం మాత్రమే పరిగణలోకి తీసుకుంటే సరికాదని చెపుతున్నాను.సమగ్రమైన సర్వే పూర్తయ్యే వరకూ నేను వ్యక్తిగతంగానే పర్యవేక్షిస్తాను ఆయన తెలియజేసారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



యాదగిరిగుట్ట,మార్చి23(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామానికి చెందిన కలకుంట్ల శ్రీనివాస్ రెడ్డి ఇటీవల మరణించగా. ఆదివారం వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకుడు సుంకె ప్రసాద్ పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డొంకెన గణేష్ గౌడ్, బాలరాజు గౌడ్, బేతి గోపాల్, గుజ్జుక రవి, దయ్యాల రాములు,డి.లక్ష్మారెడ్డి, జక్కుల కుమార్,ఇంజ సుధాకర్, పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



యాదగిరిగుట్ట,మార్చి23(నిజంచెపుతాం) మండలంలోని సాదువెల్లి గ్రామానికి చెందిన కలకుంట్ల శ్రీనివాస్ రెడ్డి ఇటీవల మరణించగా. తమతో పాటు చదువుకున్న బాల్య స్నేహితుడి కుటుంబ సభ్యులకు 1997-98 బ్యాచ్ పదవ తరగతి చదివిన మిత్రులు ఆదివారం రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు.పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తమతో పాటు చదివిన స్నేహితులకు ఏ ఇబ్బందులు వచ్చిన తాము ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డొంకెన బాలరాజ్, సప్పిడి గంగాధర్, కుందనపల్లి మధు, కటకం పూర్ణానందం, వీరస్వామి,ఎం.శివకుమార్,గూట్ల శ్రీను, గోలి గణేష్ ఉన్నారు.

# ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మైనార్టీ నాయకులు రహీం షరీఫ్



సంస్థాన్ నారాయణపురం,మార్చి23,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రంజాన్ సందర్భంగా నేడు సంస్థాన్ నారాయణపురం లోని స్థానిక చౌరస్తాలో మునుగోడు నియోజకవర్గం ముస్లిం మైనార్టీ నాయకులు రహీం షరీఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు సాయంత్రం 6:00 ఆరు గంటలకు ఏర్పాటు చేయడం జరిగింది.కావున అన్ని పార్టీల రాజకీయ నాయకులు,ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని రహీం షరీఫ్ కోరారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన గ్రామ మాజీ ఉప సర్పంచ్



తుర్కపల్లి, మార్చ్ 23(నిజం చెపుతాం) : మండలం లోని ఇబ్రహీంపూర్ గ్రామంలో కొత్తపల్లి మనెమ్మ మృతి చెందగా మృతురాలు నిరుపేద కుటుంబం కావడంతో మృతురాలి కుటుంబానికి తన వంతు సహాయంగా ఇబ్రహీంపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ మన్నెపు తిరుపతి రెడ్డి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా మృతురాలి కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎర్రగుంట హరినాథ్, రాపోలు వెంకట్ రెడ్డి,పండుగ జహంగీర్, గడ్డమీది బాలక్రిష్ణ, గడ్డం నర్సింహులు, మాద మల్లేష్, సామల శ్రీనివాస్ మరియు మృతురాలి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# టీడీపీ శ్రేణులకు పార్టీ సభ్యత్వ కార్డే అసలైన గుర్తింపు కార్డు : మాజీమంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి: 23 తెలుగుదేశం నేతలు, కార్యకర్తలకు సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన ప్రత్తిపాటి నెలాఖరులోపు కుటుంబ సాధికార సారథుల నియామకాలు పూర్తి చేయాలి, ఇంటింటికి తిరిగి సభ్యత్వకార్డులు అందించి కూటమి ప్రభుత్వ పనితీరుపై కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకోండి : ప్రత్తిపాటితెలుగుదేశం కుటుంబసభ్యులకు పార్టీ సభ్యత్వ కార్డే అసలు సిసలైన గుర్తింపు కార్డు అని, దాని ద్వారా లభించే గౌరవం ఎంతో విలువైనదని, అధికారంతో సంబంధం లేకుండా ఎప్పుడూ ప్రజల కోసం పనిచేయడం ఒకవరమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం ఆయన పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులకు టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల్ని ఉద్దేశించి మాట్లాడారు. కుటుంబ సాధికార సారథుల నియామక ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తిచేయాలని, టీడీపీ నాయకులు, కార్యకర్తలు సాధికార సారథుల జాబితాలో విధిగా నమోదై ఉండాలని ప్రత్తిపాటి సూచించారు. సంక్షేమ పథకాలు అర్హులకే అందాలనేది కూటమి ప్రభుత్వ సదుద్దేశమని, కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొనే ఉగాది నుంచి చంద్రబాబు ప్రభుత్వం పీ-4 పథకాన్ని ప్రారంభించనుందన్నారు. రాష్ట్రంలోని పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించి, ప్రతి ఒక్కరి ఆదాయం పెంచి, తద్వారా రాష్ట్ర తలసరి ఆదాయం పెంచాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రత్తిపాటి తెలిపారు. టీడీపీ సభ్యత్వాన్ని మించిన గుర్తింపుకార్డు మరోటి ఉండదని, తెలుగుదేశం కుటుంబ సభ్యులుగా మనల్ని గర్వపడేలా చేసేది సభ్యత్వం కార్డేనని పుల్లారావు అభిప్రాయపడ్డారు. మండల, గ్రామనాయకులు సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డు చేరేలా చూడాలని, అవసరమైతే ఇంటింటికీ తిరిగి కార్డులు పంపిణీచేసి, కూటమిప్రభుత్వ పనితీరుపై కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకోవాలని పుల్లారావు సూచించారు. కార్యక్రమంలో చైర్మన్ షేక్ రఫాని, టిడిపి నాయకులు షేక్ టీడీపీ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమద్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయి బాబు, మద్దుమాల రవి, క్లస్టర్, యూనిట్ ఇంచార్జి లు మరియు నాయకులు తదితులున్నారు.

# భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి





కాకినాడ, మార్చి 23 (నిజం ప్రతినిధి): అఖిల భారత యువజన సమైక్య, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కాకినాడలో స్థానిక రామకృష్ణారావుపేట లో విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, మహిళా సమైక్య జిల్లా కన్వీనర్ ఆరుగుల భవాని లు పూలమాల ఆవిష్కరణ చేయడం జరిగింది. కామిరెడ్డి బోడకొండ ఈ సందర్భంగా మాట్లాడుతూ 1907 సెప్టెంబర్ 28న పంజాబ్ లోని ఖత్కార్ కలాన్ అనే గ్రామంలో భగత్ సింగ్ జన్మించారని, మహాత్మా గాంధీ పిలుపులో 13 ఏళ్ల వయసులోనే సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారని, 1919 లో జరిగిన జలియన్ వాలీబాల్ ఉదాంతంలో నేను ఉద్యమ స్ఫూర్తిని పెంచిందని, లహర్ లోని నేషనల్ కాలేజీలో విద్యాభ్యసించా రని, 23 ఏళ్ల వయసులోనే 1931 మార్చి 23న రాత్రి సమయంలో దేశ స్వతంత్రం కోసం ప్రాణ త్యాగం చేశారని, అటువంటి మహానుభావుడు భగత్ సింగ్ ఆసియాస్ఫూర్తిని యువతి, యువకులు ఆదర్శంగా తీసుకోవాలని, ఉద్యోగ ప్రాధాన్యత, నిరుద్యోగం రూపుమాపుట, ఉద్యోగ అవకాశాలు కల్పించుట పరిశ్రమల్లో స్థానికులకు అవకాశం కల్పించుట తదితర పోరాటాల్లో యువత కీలక పాత్ర పోషిస్తూ ముందుకు రావాలని ఆయన అన్నారు. ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ విప్లవం అనే కత్తికి యువత ఆలోచనలతో పదును పెట్టాలని, తిరుగుబాటు అనేది ఒకవిప్లవం కాదని, అది చివరి ముగింపునకు నాంది పలుకుతుందని, యువత ఆదర్శాలు గొప్పవైనంత మాత్రాన ప్రయోజనం లేదని వాటిని ఆచరణలో పెట్టినప్పుడే సార్ధకత నిజమవుతుందని ఆయన అన్నారు. జీవితంలో తన సొంత భుజాలపై తానే బ్రతకాలని, ఇతర భుజాలను అంత్యక్రియలకు మాత్రమే వాడాలన్న మాట భగత్ సింగ్ స్ఫూర్తి మరువలేనిదని, భగత్ సింగ్ ఆసియాస్ఫూర్తికి అనుగుణంగా యువతనిలిచినప్పుడే ఆయనకు నిజమైన ఘన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు కే. విశ్వనాథ్, సుమ, సురేష్, కిరణ్, ప్రకాష్, గోపి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ శాసనసభ్యులు వనమాడి కొండబాబు కి వాకర్స్ క్లబ్ సంత చెరువు పార్క్ వినతి పత్రం



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 23 :కాకినాడ పూర్వపు పెద్దలు చుట్టుపక్కల ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలని సంత చెరువు కట్టించినారు . తరువాత ప్రజా సంక్షేమం కొరకు పార్కు కింద అభివృద్ధి చేశారు అది ఎంతో ఉపయోగకరంగా ఉంది .27వ వార్డు నుండి 37 వ వార్డు వరకు ప్రజలు అందరూ ఆరోగ్యమే మహాభాగ్యం అని సంత చెరువు పార్కు కు వాకింగ్ చేయుటకు వస్తున్నారు. కాకినాడ స్మార్ట్ సిటీ అయినప్పటికీ తగినంతగా పార్క్ అభివృద్ధి చెందలేదు . ఈ మధ్యకాలంలో పార్కులో మరమ్మత్తులు చేయకపోవటం వల్ల వాకింగ్ చేయుటకు ట్రాక్ పాడైనది మహిళలు వృద్ధులు పిల్లలు వాకింగ్ ట్రాక్ సమాంతరంగా లేకపోవడం వలన నడవడానికి ఇబ్బంది పడుతున్నారు ముఖ్యంగా మహిళలు, వృద్ధులు నడిచేటప్పుడు పడిపోతున్నారు .పార్కులో సరైన లైటింగ్ లేకపోవడంతో రాత్రులు అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్నవి ,చెత్తాచెదారంతో దుర్వాసన రావడంవల్ల వాకింగ్ కి వచ్చే వారికి ఇబ్బందిగా పడుతున్నారు . గత ప్రభుత్వం సంత చెరువు పార్క్ కి ఆనుకొని ఉన్న జ్యోతుల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ నిమిత్తం అక్కడున్న బాత్రూంలను తొలగించినారు కావున మరుగుదొడ్లు లేక వాకింగ్ కి వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మహిళలు పార్కులో యోగా చేసుకొనుటకు ప్రత్యేక ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు . అందువలన కాకినాడ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఒక్కసారి పార్కు సందర్శించి ఈ క్రింది విషయాల మీద సరియైన పరిష్కార మార్గాలు చేయగలరని భావిస్తున్నాము.

1. వాకింగ్ ట్రాక్ సమాంతరంగా చేయవలెను.
2. పార్కుకు వచ్చే ప్రజలకు పార్కులో మరుగుదొడ్లు నిర్మాణం చేయవలెను .
3. పార్కులో అన్ని లైట్లు సక్రమంగా వెలుతురు వచ్చే విధంగా చూడవలెను.
4. పార్కు లో రక్షణ నిమిత్తం కెమెరాలను ఏర్పాటు చేయగలరు.
5. మహిళలకు యోగ చేసుకొనుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేయగలరు.
6. అవకాశం ఉంటే చిన్నపిల్లలు ,మహిళలు రక్షణ కొరకు మహిళ కానిస్టేబుల్ ని ఏర్పాటు చేయించగలరు.
7. మొక్కలు సంరక్షణ కొరకు నీటి సదుపాయము కొరకు తగిన చర్య తీసుకోగలరు.
8. పార్కులో ఏర్పాటు చేసిన జిమ్ యంత్రాలను మరమ్మతులు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుకుంటున్నాము.
9. సాయిబాబా గుడి ప్రక్కన నుంచి సంత చెరువు పార్కులోకి వెళ్ళటానికి దారి , జ్యోతుల మార్కెట్ ప్రక్కన వాయుము మూల నుండి తూర్పు వైపుకు సంత చెరువు పార్కులోకి దారి ఉండేది ఈ మధ్యకాలంలో రెండు మార్గాలు కూడా అన్యాక్రాంతమైనవి దయచేసి ఆ రెండు మార్గాలు కూడా వాడుకులోకి తీయించవలసిందిగా కోరుచున్నాము.

సంత చెరువు పార్క్ వాకర్స్ క్లబ్ కాకినాడ శాసనసభ్యులు వనమాడి కొండబాబు కి ఈ రోజున వినతి పత్రం ఇవ్వడం జరిగింది వారు వెంటనే స్పందించి పార్కు ను సందర్శించి అభివృద్ధి చేస్తానని చెప్పినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వి వెంకటేశ్వరరావు, చెక్క రమేష్, గొల్లపల్లి శివ,చెల్లూరి సత్యనారాయణ, గ్రంధి సురేష్ , నాయుడు, ధర్మారావు,తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలి



ఆలేరు మార్చి 23 (నిజం చెపుతాం) భగత్ సింగ్,రాజ్ గురు,సుకదేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రం లోని బాలుర గిరిజన సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులతో కలిసి భగత్ సింగ్ ఫోటోకి పూల మాల వేసి ఘనంగా వర్ధంతి కార్యక్రమన్నీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు పుట్టల విద్యాసాగర్ మరియు కాసుల నరేష్ లు మాట్లాడుతూ భగత్ సింగ్ విద్యార్థి దశ నుండే విప్లవ బాటలో నడుస్తూ బ్రిటిష్ వారి గుండెల్లో పరుగులు పెట్టించిన భగత్ సింగ్ అని అలాగే భగత్ సింగ్ కుల,మత,ప్రాంత వర్గం లేకుండా అందరినీ సమానంగా ఉండాలని ఒకరు ఎక్కువ కాదు ఒకరు తక్కువ కాదు అని ఆలోచించే వారని 23 సంవత్సరాల వయసులోనే ఉరి కంభాన్ని ముద్దాడి దేశం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు చదువులో రాణించి మూఢనమ్మకాలకు అజ్ఞానాలకు దూరంగా ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలను అందుకుంటారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన విద్యా విధానం అశాస్త్రీయమైనదనీ,మూఢనమ్మకాలతో విద్యా లోకాన్ని తిరోగమనం వైపు నడిపించింది గా ఉందని నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా యువత భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో సాయికుమార్,శ్రీనాథ్,కుమార్, మహేష్,రామ్,లక్ష్మణ్ హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చావా ఫౌండేషన్ శ్రీ ఆర్.కె హాస్పిటల్ ఆధ్వర్యంలో పల్లె పల్లెకి వైద్యం సేవలు




**- జిల్లాలో 118వ ఉచిత వైద్య శిబిరం**
**- శ్రీ ఆర్.కె హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్**



వలిగొండ మార్చి 23(నిజం చెపుతాం) మండల పరిధిలోని కెర్చిపల్లి గ్రామంలో ఆదివారం రోజున భువనగిరి చావా ఫౌండేషన్ శ్రీ ఆర్.కె హాస్పిటల్ అధినేత సౌజన్యంతో...ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వచించారు. ఈ సందర్భంగా డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు ఆరోగ్యం విషయంలో పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా ఆహారం పట్ల తీసుకోవాల్సిన జాగ్రతలు పాటించాలని తెలిపారు. అనంతరం ఉచిత వైద్య శిబిరానికి సుమారుగా 200 మంది గ్రామ ప్రజలు పాల్గొని వారికి హాస్పిటల్ సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఫైళ్ళ మల్లారెడ్డి,కె.జంగారెడ్డి, శ్రీ ఆర్.కె హాస్పిటల్ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వెంకట్ నారాయణ మృతికి సంతాపం తెలిపిన గ్రామ శాఖ అధ్యక్షుడు



నకిరేకల్, మార్చి 23,( నిజం చెపుతాం ):చందుపట్ల గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దోసపాటి వెంకట నారాయణ అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన మృతదేహానికి పూలమాల వేసి,నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మలిగి రెడ్డి రంగారెడ్డి. ఈ కార్యక్రమంలోగ్రామ మాజీ సర్పంచ్ నర్సింగ్ వెంకటేశం,కొల్లు వెంకన్న, దిగౌజు వెంకటాచారి,ఎర్ర నాగయ్య,నేలపట్ల శంకర్,సంద్ర సంతోష్,అయిటిపాముల మహేష్,పెరుమాళ్ళ గణేష్ తదితరులు పూలు వేసి నివాళులర్పించారు.

# వేముల వీరేశం ఆధ్వర్యంలో సిసి రోడ్లకు శంకుస్థాపన



నకిరేకల్ మార్చి 23( నిజం చెపుతాం ) నకిరేకల్ మండలంలోని వల్లభాపురం,పాలేం గ్రామాల్లో %చీ=జు+ూ% నిధుల నుండి మంజూరైన సి సి రోడ్లకు శంకుస్థాపన చేసిన నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తామంజులమాదవ రెడ్డి,వైస్ చైర్మన్ దూలం సోములు ,%ూూజూ% చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వరరావు ,పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం ,%దీ+=%ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టి నేత బచ్చుపల్లి గంగాధర్ రావు ,పార్టీ సీనియర్ నాయకులు గాధగోని కొండయ్య ,నకిరేకంటి నరేందర్ ,సామ రవీందర్ రెడ్డి , షేక్ నహీం గారు, మల్లారెడ్డి అయా గ్రామాల తాజ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యాశాల కార్యక్రమం




మోటకొండూరు: మార్చి 23(నిజం చెపుతాం) ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యాశాలఊమోటకొండూరుఊమండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ అలాగే ఒకే దేశం ఒకే ఎన్నిక కన్వీనర్ పల్లా జితేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ...జమిలి ఎన్నికల అభిప్రాయ సేకరణ కోసం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింధ్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జమిలి ఎన్నికలతో దేశం మరింత అభివృద్ధి పదంలో ముందుకు పోతుంది అని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశ అనుకూల కార్యక్రమాలకు ఎప్పుడు వ్యతిరేకంగా ఉంటుంది అన్నారు. అంబేద్కర్ కూడా జమిలి ఎన్నికలతోనే దేశం అభివృద్ధి చెందుతుంది అనే విశ్వసించే వారు అని అన్నారు. దేశ స్వాతంత్రం తరువాత జరిగిన ఎన్నికలు జమిలి పద్ధతిలోనే జరిగేవి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క అధికార దాహంతో ఆ జమిలీ వ్యవస్థను విచ్ఛిన్నం చేశారని తెలిపారు. పార్టీలకి అతీతంగా జమిలీ ఎన్నికల పైన ఉన్న సందేహాలు నివృత్తం చేయాలని సూచించారు.వన్ నేషన్ వన్ ఎలక్షన్ తో దేశం ఆర్థిక పురోగతిని సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్,జోరుక ఎల్లేష్,గాజుల బాలరాజు,బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పాశం కృష్ణారెడ్డి,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బైరపాక స్వామి,మండల నాయకులు నాగరాజు,బాల్ద నరసింహ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తొడిగల సురేందర్ రెడ్డి,భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షుడు భూమండ్ల సతీష్,మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగరం ప్రదీప్,భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు చాడ రజిత రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు చాడ కొండల్ రెడ్డి,పైళ్ళ వెంకటరెడ్డి,బూత్ అధ్యక్షులు నుచ్చు క్రాంతి కుమార్,పూర్మ తిరుమల్,గడ్డం తిరుమల్ రెడ్డి,మల్లం కృష్ణ,జీవిలికపల్లి శ్రీను,సొప్పరి సాయికుమార్,గాజుల బంగారి,పార్టీ నాయకులు గుర్రం అంజిరెడ్డి,భూమండ్ల మురళి,యాస కృష్ణారెడ్డి, చిలుముల శంకర్ రెడ్డి,వాకిటి అనిల్ రెడ్డి,సుల్తాన్ సతీష్,కొత్తపేట స్వామి,తొడిగల నరేందర్ రెడ్డి,మాటూరి వెంకటేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పట్టించుకోని అధికారుల..

డిండి (గుండ్ల పల్లి)మార్చి 23 (నిజం చెపుతాం న్యూస్ డిండి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పట్టించుకోవడం లేదనీ న్యూస్ పేపర్లో (నిజం చెపుతాం) లో వచ్చిన వార్తను బే ఖాతరు చేసిన అధికారులు.ఆరోగ్యకేంద్రంలో రోగులకు మందుల కొరత చాలా వుంది, వచ్చినారోగులను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. వైద్యదికారీ మరియు సిబ్బంది సమయపాలన పాటించక పోవడం ఏదైనా అత్యవసరం ఐతే వేరే ప్రాంతానికి పోవడం మామూలు అయింది .పేరుకే మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అని కానీ. చాలా సమస్యలు వున్నాయి.త్రాగు నీరు లేక రోగులు ఇబ్బందులు పడుతుంటే అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులకు పట్టదా???ఆరోగ్యకెకేంద్రంలో మరుగు దొడ్లు లేవు ,రోగులు ఇబ్బందులు పడడం చూసి చూడనట్లు వుండటం వైద్యాధికారులకే చెల్లింది. ఇలా ఎన్ని రోజులు ఇంకా ఎన్నియేండ్లు రోగులు ఇబ్బందులు పడాలి. ఫోన్ చేసిన సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ఎన్నిసార్లు చేసినా సమాదానం ఇవ్వని అధికారులు అని మండల ప్రజలు ఒక ప్రకటనలో తెలియజేశారు.వైద్యాధికారి అందుబాటులో ఉండకపోవడం ఉన్న స్టాఫ్ అయినా అందుబాటులో ఉండక సమయపాలన పాటించకపోవడం షరా మామూలే,,,.ఇప్పటికైనా జిల్లా ఉన్నత వైద్యాధికారులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలను పరిష్కరించి సిబ్బందినీ, బోర్ వే మంచినీటిని, ఇది ఎండాకాలం కాబట్టి త్వరగా బోర్ వేసి రోగుల దాహార్తిని మరియు మరుగుదొడ్లను నిర్మించి రోగులకు ఇబ్బంది కలగకుండా చూస్తారని, డిండి పట్టణ మరియు మండల చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు జిల్లా వైద్య ఉన్నతాధికారులు వెంటనే స్పందించి డిండి మండల కేంద్రంలో లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని సమస్యలను మరియు ఖాళీగా వున్న ఉద్యోగులను భర్తీ చేసి రోగులను కాపాడతారని ఈ ప్రకటన ద్వారా కోరుతున్నారు.


డండ ప్రాథమిక ఆరోగ్య కంద్రంలో సిబ్బంది, వసతులు లేక రోగులు తీవ్ర ఇబ్బంది...

# భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం...

**-నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**
**-స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులు**

సంస్థాన్ నారాయణపురం,మార్చి23,(నిజం చెపుతాం):భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని నేతాజీ యువజన సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు రుద్ర రాములు,దేశిడి నరేందర్ రెడ్డిలు సూచించారు.గ్రామంలో నేతాజీ యువజన సమాఖ్యను స్థాపించి ఎన్నో స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు నిర్వహించామని తిరిగి గ్రామ యువకులు నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు.ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ వారి సహకారంతో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని నేతాజీ యువజన సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు ప్రారంభించారు.గ్రామానికి చెందిన 50 యాభై మందికి పైగా యువకులు ఈ రక్తదానం చేశారు.రక్తదానం చేసిన యువకులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు ప్రత్యేక గుర్తింపు కార్డును అందజేయనున్నారు.ఈ సందర్భంగా యువజన సమాఖ్య సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించి లేపకు స్ఫూర్తిగా యువజన సంఘం పనిచేయాలని సూచించారు.గ్రామంలో ఇలాంటి ఎన్నో గొప్ప సామాజిక కార్యక్రమాలు నిర్వహించి అందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నారు.అదేవిధంగా సాయంత్రం 7 గంటలకు మండల కేంద్రంలో కాగడాల ప్రదర్శన ర్యాలీని నిర్వహించడం అభినందించదగ్గ విషయమని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సమాఖ్య కన్వీనర్ పందుల కార్తీక్ గౌడ్,కో కన్వీనర్లు గంగాపురం సాయిగౌడ్,మొగుదాల ప్రదీప్ గౌడ్,చిలువేరు కుమారస్వామి చిలువేరు మల్లికార్జున్,సభ్యులు చిలువేరు సురేష్,చిలివేరు సంజీవ,నరేందర్,శేఖర్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు బచ్చునగోని గాలయ్య,కురిమిద్దె శ్రీనివాస్,దుబ్బాక భాస్కర్,చిలువేరు అంజయ్య,ఉప్పల లింగస్వామి,కొన్రెడ్డి నరసింహ,కలకొండ సంజీవ,కొండూరి వెంకన్న,తదితరులు,పాల్గొన్నారు.



# డాక్టర్ ప్రసన్న రాజ్ ఆధ్వర్యంలో రైతుల ధర్నా

**- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్**



నకిరేకల్, మార్చి 23,( నిజం చెపుతాం ):అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేసిన ప్రకటన నిరసనగా ఈరోజు నకిరేకల్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రసన్న రాజ్ ఆధ్వర్యంలో నకిరేకల్ మెయిన్ సెంటర్లో రైతులతో కలిసి ధర్నా చేశారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారు రెండు లక్షల రూపాయలు రుణ మాఫీ చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలు నిండి సభ సాక్షిగా రెండు లక్షల రుణ మాఫీ లేదు చేయమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లో ఇచ్చిన హామీలు మోసం చేయడంమే అన్నారు.కేసీఆర్ పరిపాలనలో భూమి ఉన్న ప్రతి రైతుకు, ప్రతి సాగుకు రైతుబంధు ఇచ్చారు అని గుర్తు చేశారు.కేసీఆర్ నాడు అందరికీ ఇస్తే,కాంగ్రెస్ పార్టీ మాత్రం ఓట్ల టైమ్ లో ఇస్తున్నారు అని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అంటే రైతు కన్నీరు పెట్టిచే పార్టీ అని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఎవరు కూడా సుఖశాంతులతో లేరు అని కనీసం ఆటో డ్రైవర్ అన్నకు కూడా న్యాయం చేయలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, చల్ల కృష్ణారెడ్డి, వంటపాక సుందర్, ఊట్కూరు ఏడుకొండలు, చిట్యాల రాజిరెడ్డి, మేకల రమేష్, గుండాల మల్లేష్, ముప్పిడి యాదయ్య, చెరుకు వెంకటాద్రి, చింతమల్ల శ్రీను, మండల కృష్ణ, మాచర్ల శంకర్, మండలం సతీష్,ఎంపీటీసీ లు గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ సైదులు చందుపట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# భగత్ సింగ్ ఆశయ సాధన కై పోరాడుదాం...పీ.వై.ఎల్ - పీ.డి.ఎస్.యు




ఆలేరు మార్చి 23 (నిజం చెపుతాం)విప్లవ యువ కిశోరాలు షహీద్ భగత్ సింగ్,రాజగురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా పీ.వై.ఎల్ - పీ.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఆలేరు న్యూ డెమోక్రసీ కార్యాలయం వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం,అణిచివేత,దోపిడి,దౌర్జన్యాలకు,సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిరంతర పోరాట స్ఫూర్తితో సాగిన భగత్ సింగ్,ర రాజగురు సుక్ దేవుల స్ఫూర్తితో నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువత తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ప్రపంచ స్థాయిలో చేగువేరా,ఫైడల్ కాస్ట్రో లాంటి విప్లవ వీరులు అమెరికన్ సామ్రాజ్యవాదులపై పోరాడి అమరులయ్యారని,అదే కోవలో భారత ఉపఖండంలో భగత్ సింగ్, రాజగురు,సుఖదేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలో ఉరి తీయబడినారని,భగత్ సింగ్ తన సహచరులు కలలుగన్న ర్వభౌ మాధికారం,లౌకికవాదం,సోషలిజం కోసం పోరాడుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తినిస్తుందని వారు అన్నారు.దేశంలో మోడీ ప్రభుత్వం కుహానా దేశభక్తిని బట్టబయలు చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమెరికాలో నివసిస్తున్న భారత ప్రజలపై అనుసరించే దుశ్చర్యలకు వ్యతిరేకంగా,భగత్ సింగ్ స్ఫూర్తితో అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల పోరాట స్ఫూర్తిని,పోరాట చైతన్యాన్ని నేటి యువత అందిపుచ్చు కోవాలని అన్నారు.దేశంలో అన్నివర్గాల ప్రజలకు విద్య,వైద్యం, ఉపాది కల్పించడం కోసం పోరాటాలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎలగందుల సిద్దులు,చిరబోయిన బాలకృష్ణ జిల్లా నాయకులు చికిలం కుమారస్వామి,ఆకుల కృష్ణ,నాయకులు,కళ్లెపు నిశాంత్,తలారి వెంకటేష్,బర్మ బాబు సముద్రాల సాయి,నాని తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీల నిర్వహణ



ఆలేరు మార్చి 23 (నిజం చెపుతాం)జిల్లా యువజన కిడా పోటీల సందర్భంగా నెహ్రూ కేంద్రం భువనగిరి సౌజన్యంతో తో ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జే.ఎం.జే ఉన్నత పాఠశాలలో జరిగిన క్రీడల వాలీ బాల్,కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య ఆహ్వానం మేరకు ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన రాష్ట్ర ఉపాధ్యాయ నాయకులు మంద సోమరాజు క్రీడలను ప్రారంభించారు.ఇట్టి వాలీబాల్ మరియు కబ్బడి పోటీలలో 18 గ్రామాలు పాల్గొన్నారు.ఇందులో వాలీబాల్ విభాగంలో ప్రథమ బహుమతి శారాజీపేట,ద్వితీయ బహుమతి ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు మరియు జూనియర్ కబడ్డీ ప్రథమ బహుమతి జే.ఎం.జే ఆలేరు,ద్వితీయ బహుమతి సెంట్ ఎలిజబెత్ భువనగిరి విద్యార్థులు గెలుపొందారు.సోమవారం నాడు రెండవ రోజు జరుగు చెస్ క్యారం ఇండోర్ గేమ్స్ ఫ్రెండ్స్ క్లబ్ లో నిర్వహించడం జరుగుతున్నదనీ ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య తెలిపారు.ఇందులో గెలుపొందిన విజేతలకు సాయంత్రం బహుమతులను అందజేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చౌటుప్పల్, మార్చి23(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండలంలోని చైతన్య జూనియర్ కళాశాల (2008-2010)విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు మండల పరిధిలోని దండు మల్కాపురం గ్రామ శివారు ఆందోల్ మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో గల ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.సరిగ్గా 15ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంజాయ్ చేశారు. అనంతరం తోటి విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుని వారి వారి కష్ట సుఖాలు తెలుపుకుని మోమెంటో లు అందజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ లెక్చరర్ శ్రీనివాస్ రెడ్డి,విద్యార్థులు మహమ్మద్ తాజ్,ఎడ్ల రాఘవేందర్, ఊదరి శ్రీనివాస్,కోత్వాల్ లిఖిత్ కుమార్, మిరియాల శివకుమార్,నల్లా అరుణ్ కుమార్, ఐతరాజు అశోక్, తంగడిపల్లి నరహరి,వెంకట్ రెడ్డి,లింగస్వామి, కృష్ణ,ఓబుల్ రెడ్డి, సాయిరాం రెడ్డి, విద్యార్థిని శిల్పారెడ్డి, స్నేహలత రెడ్డి, స్వాతి,సుస్మిత, సరిత,మాధవి,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాలకు,అక్రమ వసూళ్లకు ... కేరాఫ్ కాంగ్రెస్ నాయకులు

**-తోపుడు బండ్లను మొదలుకొని, పెట్రోల్ బంకుల వరకు వసూళ్ల పర్వం**

**-కాంగ్రెస్ నాయకుల అక్రమల పై సమగ్ర విచారణ చేయాలి**

**-బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ డిమాండ్**




యాదగిరిగుట్ట,మార్చి23(నిజంచెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కబ్జాలకు, అక్రమ వసూళ్లకు కేరాఫ్ అడ్రస్ గా ఆలేరు నియోజకవర్గం మారిందని,బీజేపీ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆరోపించారు. ఆదివారం యాదగిరిగుట్ట గుట్ట పట్టణంలో బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. గత ప్రభుత్వం చేపట్టిన యాదాద్రి అభివృద్ధిలో భాగంగా ఇల్లు కోల్పోయినటువంటి నిర్వాసితులకు అంజనపురి కాలనీలో ప్లాట్లు కేటాయిస్తే, కాంగ్రెస్ నాయకులు అప్లాట్లను ను కూడా కబ్జా చేయడం జరుగుతుందని, తోపుడుబండ్లను మొదలుకొని హోటల్లు, పెట్రోల్ బంకుల దాకా కాంగ్రెస్ నాయకుల వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నారని. పట్టణ కేంద్రానికి సమీపాన కొత్తగా నిర్మిస్తున్నటువంటి (హెచ్ పీ )బంక్ యజమాని నీ కూడా ఇద్దరు కాంగ్రెస్ తాజా మాజీ కౌన్సిలర్లురూ.5 లక్షలు లంచంగా డిమాండ్ చేశారని. అనుమతులు అన్ని ఉన్న, కచ్చితంగా మా వాటా డబ్బుల రూపంలో ఇవ్వాల్సిందే లేనిపక్షంలో నీ బంకు పని నడవదని ఆ యజమాని హెచ్చరించడం జరిగింది. ఇంత జరుగుతున్న ఎమ్మెల్యే కి ఇది తెలిసి జరుగుతుందా తెలువక జరుగుతుందా అని ఎద్దేవా చేశారు. ఈ అంశంపై ప్రజలకు మీరు వివరణ ఇవ్వాలని,ఇలాంటి అక్రమ దౌర్జన్యలు, కబ్జా రాజకీయాలు మానకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.అలాగే బాదితులు ఎవరు భయపడొద్దు అని బాధితులకు అండగా బీజేపీ పార్టీ ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జిల్లా భానుచందర్,ఉపాధ్యక్షులు బంధారపు మల్లేష్, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులునరేష్ ,కిసాన్ మోర్చా సుడుగు రాజిరెడ్డి, బుచ్చిబాబు,రంగసత్యం, బెద్దె వీరేశం, అశోక్, జవహర్, వీరేష్, దేవేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ల అవ్యక్త్ నందన్ గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం,మార్చి23, (నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన నీళ్ల గాలయ్య-పుష్పలత ల మనువడు నీళ్ల రాజు-పావని ల కుమారుడు నీళ్ల అవ్యక్త్ నందన్ గౌడ్,1 మొదటి జన్మదిన వేడుకలు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి హాజరై నీళ్ల అవ్యక్త్ నందన్ గౌడ్ ని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ్మా,బిజెపి నాయకులు బద్దం యాదయ్య గౌడ్,ఆంధ్రప్రభ రిపోర్టర్ కొండ శ్రీకాంత్ గౌడ్,రిపోర్టర్ సింగం కృష్ణ,గునిగంటి రాజు గౌడ్,బైకని విజయ్ యాదవ్,కొండ నవీన్ గౌడ్,అబ్బు,బద్దం కిరణ్ గౌడ్,తదితరులు,పాల్గొన్నారు.




# కృషి ఐటిఐ కళాశాల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- కృషీ ఐటిఐ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 23(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కృషి ఐటిఐ కళాశాల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక భువనగిరి రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం దగ్గర ఎస్వీ కన్వెన్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం చాలా ఘనంగా జరుపుకున్నారు.2010-2012 బ్యాచ్ విద్యార్థులు రీ యూనియన్ ప్రోగ్రాంను ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆత్మీయంగా పుష్కరకాలంగా కోర్సు పూర్తి చేసి జీవితంలో సక్సెస్ సాధించిన విద్యార్థులను ఉద్దేశించి కృషీ ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...విద్యార్థి దశ నుండి పుష్కరకాలంలో అందరూ జేఎల్ఎం, డిఫెన్స్ ఆర్మీ,నావిలలో మరియు సెల్ఫ్ ఫైనాన్స్ సంస్థలలో,దేశ విదేశాలలో కృషి ఐటిఐలో కోర్సు పూర్తి చేసిన వెంటనే ఎంతో విజయవంతంగా గవర్నమెంట్ సంస్థలలో విధులు నిర్వహిస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.కృషి ఐటిఐ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ... ఫౌండర్ దరిపల్లి అనంతరాములు స్థాపించిన సంవత్సరం నుండి ఎదుర్కొన్న ఒడిదుడుకులను వివరించారు.కృషి ఐటిఐ కళాశాల స్థాపించి 1981 నుండి 2025 వరకు ఎంతో మందికి గవర్నమెంట్,ప్రైవేట్ సంస్థలలో మరియు దేశ విదేశాలలో ఉద్యోగాలు సాధిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమానికి పూర్వ అధ్యాపకులు మోహన్ రెడ్డి,పాండురంగం,అశోక్,దేవేందర్ పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.తదనంతరం విద్యార్థుల ఆటపాటలతో రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఇలాంటి రోజులు మళ్లీ రావని పుష్కరకాలంగా కలిసి మెలిసి చదువుకున్న వారి యొక్క అనుభవాలను. నెమరు వేసుకున్నారు. తదనంతరం విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను ఎంతో అలరించాయి. ఇలాంటి వేడుకలను ప్రతి సంవత్సరం జరుపుకోవాలని కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమమును విజయవంతంగా పూర్తి చేయుటకు కృషి ఐటిఐ పూర్వ విద్యార్థులు 2010-12 విద్యా సంవత్సరం విద్యార్థులు హరీష్, జ్ఞానేశ్వర్ బాబు, వినయ్ కష్టం ఎంతో ఉందని కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. తదనంతరం విద్యార్థులు వారి యొక్క అనుభవాలను పంచుకుంటూ రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు.

# ప్రభుత్వం వెంటనే స్పందించి మాటూరు గ్రామం నుండి వర్టూరు గ్రామం వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలి

**- ప్రస్తుతం ఉన్న రోడ్డు కంకర రాళ్లు తేలి గుంతలతో గ్రామ ప్రజలకు అతి ప్రమాదకరంగా మారిపోయింది..?**

**- ప్రభుత్వ అధికారులు రోడ్డును పరిశీలించి మరమ్మతులు చేపట్టి ప్రజలు ప్రమాదానికి గురికాకుండా చూడాలి..??**

**- సిపిఎం పార్టీ మోటకొండూరు మండల కార్యదర్శి డిమాండ్.**






మోటకొండూరు: మార్చి 23(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని మాటూరు గ్రామం నుండి వర్టూరు గ్రామం వరకు అతి ప్రమాదకరంగా గుంతల మయంగా మారిన కంకరతో తేలిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి బీటి రోడ్డు పోయాలని సిపిఎం పార్టీ మాటూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. అనంతరం నిర్వహించిన సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశంలో కొల్లూరు ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ...రోజువారిగా గ్రామస్తులు ప్రజలు రైతులు అనేక మంది వ్యాపార నిమిత్తం అటు మండల కేంద్రానికి అవసరం నిమిత్తం వివిధ గ్రామాలకు రోడ్డు వెంట పోతుంటారని గుంతల మయంగా మారి కంకర తేలడంతో అనేక ప్రమాదాలు జరిగినాయని కొంతమంది మరణించారనికాళ్లు చేతులు విరిగి వికలాంగులుగా మారారని బీటీ రోడ్డు ఏర్పాటు చేసి ప్రమాదాలు అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి15 నెలలు కావస్తున్నా ఆరు గ్యారెంటీలలో 418 రకాల హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని చెప్పిందని ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఇప్పటికీ దరఖాస్తులు చేసుకున్న వారి సమస్యలు ఏమి కూడా పరిష్కారం చేయలేదని ఉచిత బస్సు సౌకర్యం పూర్తిగా అమలు చేస్తూ మిగతా గ్యారెంటీ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలి గ్రామాలలో పెన్షన్ మంజూరు కాక దాదాపు రెండు సంవత్సరాలు అయిందని అర్హత కలిగిన పేద ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారని, ఇల్లు లేని పేద ప్రజలంతా గత పది సంవత్సరాలుగా ఎదురు చూసి అర్ధాకలితో అలమటిస్తూ...ఆశలకి పరిమితమైనరని వెంటనే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు,ఇండ్ల స్థలాలు అందించాలని రేషన్ కార్డు లేని లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని గ్రామాల్లో సర్పంచ్ ప్రజా ప్రతినిధులు లేక అభివృద్ధి ఆగిపోయిందని తక్షణమే ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించి గ్రామంలో అభివృద్ధికి తోడ్పడాలన్నారు.మహాలక్ష్మి పథకం పేరిట మహిళలకు ఇస్తానని చెప్పిన 2500 రూపాయలు ప్రతి నెల అకౌంట్లో వేయాలని రాష్ట్రంలో ఉన్న మహిళలంతా ఎదురు చూస్తున్నారని ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి బైరపాక సర్వయ్య,సహాయ కార్యదర్శి బైరపాక ఇస్తారి,మాటూరి బాలరాజు,బొలికొండ మాతయ్య,జనగాం యాదయ్య,దడిగె రాములు, బైరపాక కార్తీక్, వాకిటి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలయ్య,బోలికొండ సత్తయ్య,ఏర్పుల నరసింహయ్య,ఎరుకలి భద్రమ్మ,చంద పెల్లి జంగాలు, బైరపాక ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు

**- సంస్థాన్ నారాయణపురం ఎస్ఐ జె. జగన్**

సంస్థాన్ నారాయణపురం,మార్చి23,(నిజం చెపుతాం):ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లపై యాప్స్ ల ద్వారా ఎవరైనా బెట్టింగ్ లకు,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే,చర్యలు తప్పవని సంస్థాన్ నారాయణపురం ఎస్ఐ జె జగన్ హెచ్చరించారు.ప్రస్తుత కాలంలో బెట్టింగ్ యాప్స్ తో,ఆన్లైన్ బెట్టింగులు పెట్టి లక్షల్లో డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలైన యువత ఆత్మహత్యలకు,పాల్పడుతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నామన్నారు.అలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ప్రధానంగా తమ పిల్లలు ఏమి చేస్తున్నారో విషయాన్ని ఎప్పటికప్పుడు గమనించాల్సిన పూర్తి బాధ్యత తల్లిదండ్రులపై,ఉందన్నారు.అవసరాలకు మించి వారికి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు.సరదాగా మొదలైన బెట్టింగ్ వ్యసనంగా మారుతుందని అన్నారు.మండలంలో ఎక్కడైనా ఎవరైనా బెట్టింగ్లకు పాల్పడితే 100 కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని సూచించారు.మొబైల్ ఫోన్లో బెట్టింగ్ యాప్ ఉన్న,ఎలాంటి బెట్టింగ్ చర్యలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.గ్రామాల్లో బెట్టింగ్లకు పాల్పడే వారి సమాచారాన్ని అందించాలని,సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.




# మహబూబాబాద్ నందు షీ టీం, భరోస, సైబర్ క్రైమ్ లపై అవగాహన సదస్సు".

**- తెలంగాణ సోషల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ ఫార్మసీ, కళాశాలలో,షీ టీం ఎస్ఐ సునంద.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 23,( నిజం న్యూస్)మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్, ఆదేశానుసారంగా గవర్నమెంట్ మహిళల ఫార్మసీ కళాశాల, మహబూబాబాద్ నందు షీ టీం, భరోసా , యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని మహబూబాబాద్ షీ టీం ఎస్సై సునంద అన్నారు.ఈ అవగాహన కార్యక్రమం నందు భరోసా సెంట్రల్ కోఆర్డినేటర్ జోష్ణ మరియు భరోసా సపోర్ట్ పర్సన్ జయశ్రీ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, రమేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నందు గవర్నమెంట్ మహిళల ఫార్మసీ కళాశాల విద్యార్థినీలకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించినారు.విద్యార్థులు ఈవిటీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలలో వ్యక్తిగత ఫోటోలు వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై






అవగాహన కలిగి ఉండాలని అన్నారు.సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు.సమస్య ఏదైనా ఎదురైనప్పుడు తక్షణ సాయం కోసం ఎమర్జెన్సీ నెంబర్ డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైనా ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగాప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం వారికి సమాచార అందించాలని సూచించారు. కళాశాల నందు ఎలాంటి ర్యాగింగ్ చర్యలకు పాల్గొనకుండా విద్యార్థులందరూ తమ చదువుపై దృష్టి సారించాలని కోరారు.మా షీ టీం మొబైల్ నెంబర్స్ వాట్సాప్ నెంబర్స్ 871 2656 935 ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థినిలకు సమస్యలు ఎదురైనప్పుడు వారి కాలేజీ యాజమాన్యంతో షీ టీం తో పంచుకోవాలని అలా చెప్పుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే నివారించవచ్చని వారు పేర్కొన్నారు.విద్యార్థిని, విద్యార్థులందరికీ టి -సేఫ్ ( ట్రావెల్స్ సేఫ్) యాప్ గురించి ప్రతి ఒక్కరు దాని ఉపయోగించుకొని ప్రయాణాలలో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ మహిళల ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం స్వప్న రెడ్డి , వారి అధ్యాపక బృందం 150 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా ముస్లిం మిత్రులకు ఇఫ్తార్ విందును ఇచ్చిన డాక్టర్, వివేక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 23,( నిజం న్యూస్)మానుకోట పట్టణ ముస్లిం మిత్రులకు రంజాన్ పర్వదిన రోజులలో ఇఫ్తార్ విందు ఇచ్చిన డాక్టర్ వివేక్.ఆదివారం పట్టణం లోనే పాత బజార్ నందు మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న మజీద్ నందు మానుకోట ముస్లిం మిత్రులకు ఇఫ్తార్ విందును డాక్టర్ వివేక్ ఏర్పాటు చేయడం జరిగింది.పట్టణంలోని అధిక శాతం ముస్లింలు ఈ ఇఫ్తార్ విందుకు హాజరైనారు. ఈ విందుకు హాజరైన వారిలో గుగులోతు భీమా నాయక్, ఎల్ హెచ్ పి ఎస్, రాష్ట్ర నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్, ముస్లిం జేఏసీ రాష్ట్ర నాయకుడు, అహ్మద్ ఖాన్, కాంగ్రెస్ నాయకుడు ఖలీల్, ముస్లిం మత పెద్దలు హాజరైన వారిలో ఉన్నారు.



# ప్రభుత్వం ఇఫ్తార్ దావత్ లను విరమించుకోవాలి...

**- తెలంగాణ ప్రభుత్వం 70 కోట్లు ఖర్చు చేసి ఇస్తారు వివిధ ఇవ్వాలని ఏ ముస్లిం కోరుకోలేదు.**

**- ఇఫ్తార్ దావతుల పేరిట వృధా ఖర్చు చేసి ప్రజాధనాన్ని ఖర్చు చేయాల్సిన అవసరం లేదు.**

**- నిరుద్యోగ ముస్లిం యువతకు ఈ 70 కోట్లతో ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున స్వయం ఉపాధి కొరకు 7 వేల మందికి ఉపాధి కల్పించవచ్చు.**

**- ప్రభుత్వం పునరాలోచించి అనవసరమైన ఖర్చులు తగ్గించుకుంటే బాగుంటుంది.**

**- అహ్మద్ ఖాన్, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 23,( నిజం న్యూస్)ఈ ఏడాది రంజాన్ మాసంలో ప్రభుత్వం ఇచ్చే" ఇఫ్తార్ దావతులకు"70 కోట్ల రూపాయలు కేటాయించినట్టు తెలుస్తోంది. తెలంగాణలోని ఏ ముస్లిం కూడా ఇఫ్తార్ దావత్ కావాలని అడగలేదు. ఇప్పటికే ఆర్థిక కష్టాల్లో నడుస్తున్న ప్రభుత్వానికి ఈ70కోట్ల ఖర్చు అవసరం లేదు. అనవసరమైన ఖర్చుతో మా ముస్లింలకు దావత్ వద్దంటూ తెలంగాణ వ్యాప్తంగా అన్ని ముస్లిం సంఘాలు విజ్ఞప్తి చేస్తున్న, ప్రతిఘటిస్తున్న ప్రభుత్వం వినకుండా,ఈ 70 కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏముంది? గత ప్రభుత్వ పాలనకు భిన్నంగా మా పాలన ఉంటుందని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వం "ఇఫ్తార్ దావత్ ల పేరుట వృధా ఖర్చు చేసినట్టుఈ ప్రభుత్వం కూడా ప్రజాధనాన్ని ఖర్చు చేయాల్సిన" అవసరం లేదు.ఈ 70 కోట్లతో ఒక్కొక్కపేదముస్లింయువతకు లక్ష రూపాయల చొప్పున స్వయం ఉపాధి కొరకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేసిన 7,000 మంది జీవితాలు బాగుపడతాయి. ఇఫ్తార్ పార్టీలతో ముస్లింలకు ఒరిగేదిఏమీలేదు. ప్రభుత్వం అనవసరమైన ఖర్చు తగ్గించుకుంటే బాగుంటుంది. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి "ఇఫ్తార్ దావత్ కు కేటాయించిన ధనాన్ని ఇతర కార్యక్రమాలకు,లేదా ముస్లిం నిరుద్యోగయువతకు ఒక లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

# పట్టణంలోనీ పిల్లల డాక్టర్ ప్రమోద్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసిన పోలీసులు



**- ప్రమోద్ రెడ్డి పై,మరో ముగ్గురు పై ఎట్టకేలకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన పోలీసులు.**

**- ఫలించిన గిరిజన బిడ్డ 10 వ వార్డ్ కౌన్సిలర్ భూక్యా శ్రీను పోరాటం.**

**- గిరిజన బిడ్డ శ్రీను నాయక్కు అండగా భీమా నాయక్ చేసిన పోరాట దృశ్యం.**

**- ప్రభుత్వ, అమాయక గిరిజనుల భూములను ఆక్రమించి వేల కోట్లు సంపాదించిన డాక్టర్ ప్రమోద్ రెడ్డి పై ఐటీ, ఈడి అధికారులు దర్యాప్తు చేయాలి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 23,( నిజం న్యూస్) ఆలస్యం, అమృతమైన చట్టం అగ్రవర్ణాలకు చుట్టం కాలేదు.278 సర్వేనెంబర్ భూ కబ్జాదారుడు ప్రమోద్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని 4 సంవత్సరాల క్రితం మీడియా వేదికగా తహసిల్దార్ ఆఫీస్ ముందు లంబాడి హక్కుల పోరాట సంఘం (ఎల్ హెచ్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షులు భీమ నాయక్ మాట్లాడుతున్న దృశ్యం. (ఫైల్ వీడియో)గిరిజన బిడ్డ, పదవ వార్డు కౌన్సిలర్ భూక్యా శ్రీను భూమిలోని అక్రమ నిర్మాణాలు తక్షణమే కూల్చి శ్రీనుకు అప్పగించాలి.

# మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యార్థినులకు వార్షికోత్సవ వేడుక ల సందర్భంగా ఇంగ్లిష్ గ్రామర్ పుస్తకాల పంపిణీ

**- లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రముఖ కవి, వక్త కాసుల రవికుమార్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 23(నిజం చెపుతాం న్యూస్ )నర్సంపేట మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో వార్షికోత్సవ వేడుక ఎంతో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా చదువుల్లో, ఆటపాటల్లో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాయిన్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు ఆంగ్ల వ్యాకరణ పుస్తకాలను బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రీజినల్ కోఆర్డినేటర్ ఆఫీసర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ తన పూర్వ విద్యార్థులను సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా భాగస్వాములను చేస్తూ ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రముఖ కవి, వక్త కాసుల రవికుమార్ గారిని అభినందించారు. ఈ సందర్భంగా కాసుల రవికుమార్





మరియు జాయిన్ హ్యాండ్స్ ఫౌండేషన్ బాధ్యులు మాట్లాడుతూ విద్య ద్వారానే వికాసం అని, బాలికల అభివృద్ధి చదువుతోనే సాధ్యమవుతుందని, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలేల అడుగుజాడల్లో నడుస్తూ చక్కటి భవిష్యత్తును నిర్మించుకోవాలని వారు కోరారు. పాఠశాల ప్రిన్సిపల్ మంగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ప్రిన్సిపల్ మల్లయ్య, నెక్కొండ గురుకుల ప్రిన్సిపల్ జయశ్రీ, జాయిన్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు రంజిత్ కుమార్, మనోజ్ కుమార్, అనిల్ సందీప్,నాగరాజు, నర్సంపేట గురుకుల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కార్పొరేట్ సెలూన్ వ్యవస్థను వ్యతిరేకిస్తూ, నాయి బ్రాహ్మణుల నిరసన కార్యక్రమం

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 23: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంజూరు నగర్ ప్రాంతంలో ఆదివారం రోజున పింక్స్ ఎన్ బ్లూస్ బ్యూటీ పార్లర్ అనే ఒక కార్పొరేట్ సెలూన్ %ఽ% పార్లర్ ప్రారంభోత్సవానికి సిద్ధమవుతుంది. ఈ కార్పొరేట్ సెలూన్ వ్యవస్థను వ్యతిరేకిస్తూ కాకతీయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం మరియు శాంతియుత ర్యాలీలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పందిళ్ళ రమేష్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజశేఖర్, జిల్లా సలహాదారులు కురిమిళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణ కులానికి చెందిన మేము అనధికాలంగా వస్తున్న మా కులవృత్తిని ఆధారంగా చేసుకుని జీవనాన్ని సాగిస్తున్నాం, ఇప్పుడు వివిధ బ్రాంచెస్ మరియు కార్పొరేట్ సెలూన్ పార్లర్ ల పేర్లతో ఇష్టానుసారంగా షాపులు పెడుతూ మా కడుపు కొడుతూ మా జీవనాధారాన్ని మాకు, మా భవితరాలకు పూర్తిస్థాయిలో దూరం చేసే ప్రయత్నం జరుగుతుంది. ఆది వైద్యులు ధన్వంతరి వారసులమైన మేము ఈ సమాజంలో సామాజిక సేవ చేస్తూ ప్రతి ఇంట్లో జనన మరణాలకు మరియు ప్రతి ఇంట్లో మంచి చెడులకు కార్యక్రమాలు చేసుకుంటూ ప్రజలందరితో మమేకమై ఉంటున్న మమ్మల్ని కులవృత్తి నుండి వేరు చేసే ప్రయత్నం




జరుగుతుంది. కావున వెంటనే ఈ బ్రాంచెస్ పార్లర్ పేరుతో నడుస్తున్న కార్పొరేట్ సెలూన్లను వెంటనే తొలగించాలని లేనిచో ఎంతటి పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. అవసరమైతే నిరసన దీక్షలకైనా ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధపడి ఉన్నామని తెలియజేశారు. అదేవిధంగా మా ఈ పోరాటానికి అధికారులు ప్రజాప్రతినిధులు మరియు ప్రజలందరూ సహృదయంతో మమ్మల్ని అర్థం చేసుకొని మా ఈ న్యాయ పోరాటానికి సహకరించగలరని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షులు ముల్కనూర్ బిక్షపతి, జిల్లా కోశాధికారి గిద్దమారిసుధాకర్, మండల అధ్యక్షులు మంతెన భూమయ్య, మండల ప్రధాన కార్యదర్శి గిద్దమరి రమేష్, కాకతీయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి వంగపల్లి సుదర్శన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు అవగాహన సదస్సు..



**- పానిని పబ్లిక్ స్కూల్లో వినియోగదారునిపై జరుగుతున్న వివిధ రకాల మోసాల పట్ల అవగాహన సదస్సు.**

**- ఏ రకాల మోసానికి గురైన వినియోగదారు నికి అండగా కన్స్యూమర్ ఫోరం ఉంటుంది.**

**- వినియోగదారుడు ఏ వస్తువు కొన్న తప్పనిసరిగా దానికి సంబంధించిన రసీదు తీసుకోవాలి,**

**- ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు ఏ వస్తువైనా వినియోగదారునికి అమ్మినచో దానికి సంబంధించిన వివరాలను కన్స్యూమర్ పురం దృష్టికి తీసుకురావాలి,**

మహబూబాబాద్ టౌన్ రిపోర్టర్, మార్చి 23, (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా తెలంగాణ కన్స్యూమర్ ఫోరం ఆదివారం మహబూబాబాద్ జిల్లా పానిని స్కూల్లో జిల్లా వైస్ ప్రెసిడెంట్ బానోత్ సురేష్ ఆధ్వర్యంలో సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ సుంకరబోయిన మాట్లాడుతూ,వినియోగదారుని పై జరుగుతున్న వివిధ రకాల మోసాల పట్ల వినియోగదారుడు అప్రమత్తంగా ఉండాలని ఏ విధమైన మోసాలకు వారు గురి అయిన తెలంగాణ కన్స్యూమర్ ఫోరం కి అండగా ఉంది వారికి న్యాయం చేసే విధంగా పోరాడుతామని తెలిపారు. వినియోగదారుడు ఏ వస్తువు కొన్న తప్పనిసరిగా దానికి సంబంధించిన రసీదును తీసుకోవాల్సిందిగా వారు తెలియజేశారు. మరియు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు ఏ వస్తువునైనా విక్రయించినచో వాటికి సంబంధించిన వివరాలను కన్స్యూమర్ ఫోరం దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. వినియోగదారుల అవగాహన సదస్సులను ప్రతి మండల గ్రామ లలో కూడా నిర్వహిస్తామని తెలిపారు.

# సి ఎస్ సి హెల్త్ కేర్ నందు ఉద్యోగ అవకాశాలు

***- జిల్లా మేనేజర్ వద్ది హరీష్***




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 23(నిజం చెపుతాం న్యూస్ )వరంగల్ రూరల్ మరియు ములుగు జిల్లా వ్యాప్తంగా సి ఎస్ సి హెల్త్ కేర్ నందు ఉద్యోగ నియమకాలు ఈ నేల 24 వ తారీకు న కలవు అని ఆ సంస్థ డివిజనల్ మేనేజర్ వద్ది హరీష్ తెలిపారు. ఖాళీల వివరాలు డిస్టిక్ కోఆర్డినేటర్, క్యాంపు కోఆర్డినేటర్, ఫ్లేబాటమిస్ట్, పోస్ట్ క్యాంప్ కోఆర్డినేటర్, పోస్ట్ క్యాంప్ అసిస్టెంట్, రన్నర్ బాయ్ పోస్టులు కలవు అని వారు తెలిపారు, ఈ పోస్టులకు అర్హతలు డిస్టిక్ కో ఆర్డినేటర్, క్యాంపు కోఆర్డినేటర్ పోస్టులకు ఎం ఎల్ టి, డి ఎం ఎల్ టి, ఏ ఎన్ ఎం, జీ ఎన్ ఎం తో పాటు నాలుగు సంవత్సరాల అనుభవం హెల్త్ కేర్ లో ఉండాలి అని వారు తెలిపారు. అలాగా మిగత పోస్టులకు ఎం ఎల్ టి, డి ఎం ఎల్ టి, ఏ ఎన్ ఎం, జీ ఎన్ ఎం తో పాటు 0 నుండి 2 సంవత్సరాల అనుభవం హెల్త్ కేర్ లో కలిగి ఉండాలి అని అన్నారు . ఇంటర్వ్యూకు వచ్చే ముందు అన్ని రకాల జిరాక్స్ పత్రాలు వెంట తీసుకురావాలని ఇంటర్వ్యూ జరిగే ప్రదేశం సి ఎస్ సి హెల్త్ కేర్ బిల్డింగ్, నియర్ ఎన్ఐటి, ఫాతిమా నగర్ కాజీపేట. పూర్తి సమాచారం కోసం 9949221105,9652379660 నెంబర్లకు సంప్రదించవలసినదిగా వారు కోరారు.

# గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

**- చిత్రా మిశ్రా ఐ.ఎ.యస్., ప్రాజెక్టు అధికారి**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 23(నిజం చెపుతాం న్యూస్ )సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఏటూరునాగారం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగములో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఏప్రిల్ 4 శు క్రవారం రోజున ఉదయం. 10.00 గంటలకు గిరిజన భవన్, హనుమకొండ నందు జాబ్ మేళా చేపట్టనున్నట్లు పీ.ఓ తెలిపారు. విద్యార్హత 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ. పి.జి. ఐ టి ఐ, డిప్లొమా, బి. ఫార్మసి, ఎం. పార్మసి, డి. ఫార్మసి, ఏ. ఎన్ ఎం, జీ ఎన్ ఎం,యం బి ఏ. యం సి ఏ మరియు బి టెక్ చదివి ఉన్నవాళ్లు అర్హులుగా తెలిపారు. కావున ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు తమ యొక్క బయోడేటా మరియు విద్యార్హత జిరాక్స్ ప్రతులతో శుక్రవారం రోజున ఉదయం.ఏప్రిల్ 4 శు క్రవారం గిరిజన భవన్, హనుమకొండ నందు జరుగు జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నందు హాజరు కావలసినదిగా చిత్రా మిశ్రా ఐ.ఎ.యస్., ప్రాజెక్టు అధికారి గారు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకొండి

**- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 23,( నిజ%శ% న్యూస్)బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోకండి.కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగితే చివరకు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబాలు రోడ్డున పడతాయి. జాగ్రత్తఐసీసీ నిర్వహించే మ్యాచులు క్రికెట్ ఆట అయితే ఈ ఐపీఎల్ అనేది తిమింగలాలు నిర్వహించే ఒక ఫక్తు వ్యాపారం.చిన్న చిన్న చేపలను అమాంతం మింగేస్తాయి. జాగ్రత్త.పెద్దలకు సూచన: ఈ మ్యాచులు ప్రారంభం అయ్యాక మీ పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే వెంటనే తగిన చర్యలు తీసుకోండి.లేదంటే డబ్బులు, ప్రాణాలు రెండు పోయే అవకాశం ఉంది.మీ కష్టార్జితాన్ని, కన్న బిడ్డలను ఈ దోపిడీ దొంగల బారిన పడనివ్వకండి.ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం. ఎవరైనా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి. ఎవరైనా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే పోలీస్ వారికీ సమాచారం ఇవ్వగలరు.

# ఎన్జీవో కావేటి రాధాకృష్ణమూర్తికి గౌ. డాక్టరేట్ అరుదైన గౌరవం

**- స్వచ్ఛంద సేవ సొసైటీ సేవలకు**




కల్లూరు మార్చి 23(నిజం న్యూస్)మండల పరిధిలో వెన్నవల్లి గ్రామ నివాసి కావేటి రాధాకృష్ణమూర్తి అరుదైన గౌరవం డాక్టరేట్ ఆదివారం పాండిచ్చేరిలో యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ ఫీస్ యూనివర్సిటీ నుంచి తీసుకోవటం సంతోషకరమని అన్నారు. తల్లిదండ్రుల మీద ఉన్న ప్రేమతో వారి పేరున సత్య నాగ సేవా సొసైటీ ఏర్పాటు చేసి తనవంతు సహాయంగా వస్త్ర దానం అన్నదానం ఆర్థిక సహాయం చేసుకుంటూ తనదైన విధానంలో ఎంతో కొంత సహాయం చేస్తూ ఉన్న సందర్భంలో హ్యూమన్ రైట్స్ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ చైర్పర్సన్ డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి అతని సేవలు గుర్తించి పత్రికలలో మీడియాలలో వచ్చిన కథనాలు ద్వారా అతనికి ఏదో ఒక అచీవ్మెంట్ ఇస్తే అదే సంతోషంతో ఇంకా కొంతమంది నీ ఆదుకుంటాడు అనే సదుద్దేశంతో ఆమె ప్రమోట్ చేసి గోపి కన్నన్ రిజిస్టర్, జె ప్రభువు రాజేంద్రన్, డాక్టర్ గణేషన్, డాక్టర్ బి అంబిక నగ్రిత్, ప్రొఫెసర్ దొరై, డాక్టర్ డి లక్ష్మీకాంతం, డాక్టర్ ఎం కదిలివేర్, డాక్టర్ యూవీ రత్నం. చేతిలో మీదుగా ది 23 మార్చి 2025న తమిళనాడు రాష్ట్రంలో పాండిచ్చేరి ఆదివారం నా అతనికి బహుమతిగా డాక్టరేట్ బిరుదు రావటం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మౌనిక, వకల దేవీ,ఆంజనేయులు, మురళీ మోహన్,రామాదేవీ, జ్యోతి, విజయ్ కుమార్,బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ బీవీ రాజు జన్మదిన వేడుకలు....!

**- దివ్యాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు**



భద్రాచలం మార్చి 23 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ చైర్మన్ బివి రాజు జన్మదిన వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక దివ్యాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ బీవీ రాజు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. పేదలకు బడుగు బలహీన వర్గాలకు చేయూతని అందించడమే కాకుండా సమాజంలో వివక్షతకు వేధింపులకు గురి అవుతున్న మహిళలను చైతన్యవంతులను చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారు అని కొనియాడారు. సమాజంలో తమ వ్యక్తిగత స్వార్థాలను పక్కనపెట్టి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న బీవీ రాజు జన్మదిన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ కేంద్రాలలో సేవా కార్యక్రమాలు రూపొందించామని ఆమె తెలిపారు. బివి రాజు పూర్తి ఆర్య ఆరోగ్యాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపి బలరాం నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసిన భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు.



భద్రాచలం మార్చి 23 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం మండలంలో అభివృద్ధికార్యక్రమాలప్రారంభోత్సవానికి విచ్చేసినటువంటి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులుఎంపీని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్ , మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగల శ్రీనివాసరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ జిందా,భూక్య రంగా, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ధనకొండ ప్రసన్న, అన్నేం రామ్ రెడ్డి, రాసమల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# జుడియో షోరూమ్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మార్చి 23 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబీ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జుడియో షోరూమ్ ను ఆదివారం ప్రారంభించారు. నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, ఉకంటి గోపాల్ రావు, ఆళ్ల మురళి, బానోత్ విజయబాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి జిల్లా నాయకులు ,మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



# భారత ప్రజల హృదయాల్లో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు శాశ్వతంగా నిలిచిపోతారు...

**- పి డి యస్ యూ డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు మునిగేలా శివ ప్రశాంత్ ద%శ%డుగుల రామ్ చరణ్**

భద్రాచలం మార్చి 23 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భగత్ సింగ్,రాజగురు, సుఖదేవులు తమ నిండు ప్రాణాలను అర్పించి భారత ఉపఖండాన్ని ప్రభావితం చేసిన భారత విప్లవ వీరుల స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి, హిందూమతోన్మాధఫాసిజానికి,కులతత్వానికి,పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా లౌకికవాదం, సోషలిజం కోసం పోరాటాన్ని కొనసాగించాలని పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు ద%శ%డుగుల రామ్ చరణ్ , డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ అన్నారు.ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా పి డి యస్ యూ, ఆధ్వర్యంలో భద్రాచలం జూనియర్ కళాశాల గ్రౌండ్ దగ్గర భగత్ సింగ్ విగ్రహానికి డివిజన్ అధ్యక్షుడు, కార్యదర్శి లు పూలమాల వేసి భగత్ సింగ్, రాజగురు సుఖదేవ్ ల కు నివాళు లు అర్పించారు.అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూస్వతంత్ర సమరానికి భగత్ సింగ్ ఒక స్ఫూర్తి చిహ్నమని భగత్ సింగ్ ఆయన సహచరులు రాజ గురు సుఖదేవుల జీవితంలో అసాధారణమైన త్యాగ నిరతితో ప్రాణాలర్పించారని కొని ఆడారు. సామ్రాజ్యవాదం పై రాజీ పడకుండా మతతత్వాన్ని,కులతత్వాన్ని తుదికంటా వ్యతిరేకించి, బూర్జువా,భూస్వాముల పాలనను గట్టిగా తిరస్కరించి భారత సమాజానికి ఏకైక ప్రత్యామ్నాయమైన మార్క్సిజం పట్ల,సోషలిజం పట్ల దృఢమైన విశ్వాసాన్ని కలిగిన భగత్ సింగ్ లాంటి మహా మేధావిని దేశం కోల్పోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ ను ప్రభావితం చేసిన గదర్ వీరులు,జలియన్ వాలాబాగ్ లాంటి దుర్ఘటనల ప్రేరణతో అతి చిన్న వయసులోనే సాహసం,దేశభక్తి, నైతిక విలువల పట్ల కట్టుబాటుతో ముందుకొచ్చిన భగత్ సింగ్ అతని సహచరుల పేర్లు భారత ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నాటుక పోతాయని అన్నారు. నా ఏకైక లక్ష్యం నా దేశం దాస్య సంకెలాల నుండి బయటపడడం,నేను కోరుకున్నది ఒక్కటే స్వాతంత్రం నా ఏకైక కళ అంటూ నాకు ఒకటి కంటే ఎక్కువ జన్మలు లభిస్తే ప్రతి జన్మలోను నా దేశం కోసం త్యాగం చేస్తానని ప్రకటించిన కర్తార్ సింగ్ శరభ చేసిన త్యాగం వరసలోనే భగత్ సింగ్ ప్రయాణించాడని తెలిపారు.భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి తమ ప్రత్యేకతను చాటుకున్నారని తెలిపారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్



సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలనివారుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు.

# అన్నారం ఆదివాసి మహిళ ఇసుక సొసైటీ రైసింగ్ కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- ఆదివాసి సంక్షేమ పరిషత్
- ఆదివాసీ మహిళా ఇసుక ర్యాంపులో జరుగుతున్న అక్రమ రవాణా ఇసుక అరికట్టాలి
- రైజింగ్ కాంట్రాక్టర్ అక్రమలను ప్రశ్నించినందుకు ఆదివాసి యువకులను స్థానిక పోలీసు అధికారులతో బెదిరింపులు
- పిసా గ్రామ సభ పెట్టకుండా ఇసుక సోసైటీ వారు ఇసుక ఎలా లోడింగ్ చేస్తారు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి 23 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంబీ ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల సమావేశంలో మండల అధ్యక్షులు సోలం హరి శంకర్ మాట్లాడుతూ ఇటీవలే ప్రభుత్వం ఇసుక సొసైటీ లో రైజింగ్ కాంట్రాక్టర్ వ్యవస్థ ను రద్దు చేసినప్పటికి, ఇంకా ఇసుక సొసైటీ లు రైజింగ్ కాంట్రాక్టర్ చేతిలోనే కొనసాగుతున్నాయి. మణుగూరు మండలం లో అన్నారం ఇసుక ర్యాంపులో పేరుకే ఆదివాసీ మహిళా సొసైటీ సభ్యులు ఉన్నారు, పెత్తనం మొత్తం రైజింగ్ కాంట్రాక్టర్ చెలయిస్తున్నారు, ఈ అధికారం వీరికి ఎవరు ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ మహిళా సొసైటీలో రైజింగ్ కాంట్రాక్టర్ వ్యవస్థను రద్దుచేసి, మహిళా సొసైటీ సభ్యుల నడిపే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటామని చెప్పి, మళ్లీ రైజింగ్ కాంట్రాక్టర్ల చేతికి ఇసుక సొసైటీ లను అప్ప చెప్పడం విడ్డూరం అని అన్నారు. గిరిజన ఇసుక సొసైటీలో ఆదివాసీ సభ్యులుకు అన్ని వారే నడిపించే విధంగా అధికారాలు ఉంటాయి, కానీ అన్నారం ఇసుక మహిళా సొసైటీ లో మొత్తం పెత్తనం నాదే అని విధంగా రైజింగ్ కాంట్రాక్టర్ అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇష్టానురితంగా లారీలకు లోడింగ్ చేస్తూ అక్రమ ఇసుక రవాణా చేస్తూ లారీ యాజమాన్యం నుండి కూడా అక్రమ వసూల్ చేస్తూ భారీగా ఆదాయాన్ని దోచుకుంటున్నారు. అలాగే స్థానిక ఆదివాసీలు లారీలకు పట్టాలు కట్టిగా వారి సొమ్మును కూడా కాంట్రాక్టర్ కాజేస్తున్నారు . ఈ అన్యాయంపై ప్రశ్నించినందుకు స్థానిక ఆదివాసి యువకులను రైసింగ్ కాంట్రాక్టర్ స్థానిక పోలీస్ అధికారులతో బెదిరింపులకు పాలడుతున్నారు. ఇందుమూలంగా వెంటనే స్థానిక తహసిల్దార్ మరియు జిల్లా కలెక్టర్ జిల్లా ఏడి మైనింగ్స్ వారు ఈ రైజింగ్ కాంట్రాక్టు పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల కార్యదర్శి కంగల ప్రవీణ్, గని బోయిన రాము, గొగ్గలి కోటేష్, సోలం కుమారస్వామి, మరియు కంగల అశోక్, గనిబోయిన కన్నయ్య, మడకం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వైరా పట్నం తేలూరు వారి ఆత్మయ్య కలయిక...



తల్లాడ మార్చి 23 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా వైరా రత్నమందు వివిధ ప్రాంతాల నుండి వివిధ మండలాల నుండి వివిధ గ్రామాల నుండి తేల్లూరి వారు ఈరోజు వైరా పట్నం యందు ఆత్మీయ కలయక గ్రూప్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది ఈ యొక్క గ్రూప్ మీటింగ్ ఉద్దేశము మన తేల్లూరి కుటుంబ సభ్యులు వివిధ ప్రాంతాలలో ఉండే కొన్ని విషయాలలో తెలుసుకొని పరిస్థితిలో ఉన్నారు అందుచేత మన తేలూరి వారు కుటుంబాలలో ఉన్నతమైన చదువులు చదివి పెద్ద ఉద్యోగాలు చేస్తున్నారు ఎలాంటి కారణాలైన ఏ విధమైన అవసరాల కోసం లాయర్స్ ఎంపీడీవోస్ టీచర్స్ ఇంకా చాలా ఉన్నతమైన స్థానాలలో ఉన్నారు చేత మనందరం ఒకరికొకరం పరిచయాలు పెంచుకొని మన యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు నడవాలని ఉద్దేశపూర్వకంగా యొక్క గ్రూప్ మీటింగు ఏర్పాటు చేయడం జరిగినది ఇట్లు తేలూరి వారి కుటుంబ సభ్యులు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్చడం పట్ల హర్షం

**- మాడ్గుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ బాబా..**



మాడ్గుల మార్చి 23 (నిజం చెపుతాం): మండల కేంద్రంలొ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్చడం పట్ల మాడ్గుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ బాబా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్య, వైద్యాన్ని నిర్వీర్యం చేసిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ 13 కోట్ల నిధులు కేటాయిస్తూ మాడ్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా ఇటీవల ఉత్తర్వులు ఇవ్వడం హర్షదాయకమని ఆయన అన్నారు. 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తో మండలంలోని పేద ప్రజల వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసానిస్తుందని ఆయన గుర్తు చేశారు. మారుమూల ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఎమ్మెల్యే కసి నారాయణరెడ్డి, అభ్యుద ఫౌండేషన్ చైర్మన్ సూదిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి ల సహకారంతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు 13 కోట్ల నిధులు మంజూరు చేయించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల జ్ఞాపకాల.. తీపిగుర్తులు..





చర్ల మార్చి23 (నిజంన్యూస్) పూర్వ విద్యార్థులు జ్ఞాపకాల తీపి గుర్తులను ఒకసారి నెమరు వేసుకున్నారు. మండలంలోని సత్యనారాయణపురం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రం ఆదివారం జరిగింది 1990. 91. సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులు సత్యనారాయణపురంలో ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకున్నారు. ఒకసారి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకొని నెమరు వేసుకున్నారు ఈ కార్యక్రమానికి సత్యనారాయణపురం శ్రీ సీతారామ ప్రాథమిక పాఠశాలప్రాథమిక ప్రధానోపాధ్యాయులు కే పార్థసారథి తెలుగు తెలుగు పండితులను తెలుగుభాషా పండితులు సుజాత ఎల్ డి సి నరసింహ చానా ఉపాధ్యాయులు హాజరయ్యారు ఆనంద ఉత్సవాల మధ్య గెట్ టుగెదర్ ప్రోగ్రాం చాలా దిగ్విజయంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## కరాటే డిస్ట్రిక్ట్ లెవల్ టోర్నమెంట్ లో మాగ్నెట్ పాఠశాల విద్యార్థికి మొదటి బహుమతి




.షాద్ నగర్ నిజం చెపుతాంమార్చ్ 23 కరాటే డిస్ట్రిక్ట్ లెవెల్ ఛాంపియన్ షిప్ లో షాద్ నగర్ పట్టణం లో మాగ్నెట్ పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న స్వస్తిక కు ప్రథమ బహుమతి లభించింది. ఆదివారం నాడు లాల్ పహాడ్ ఎస్ ఎస్ గార్డెన్స్ లో నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవల్ టోర్నమెంట్ లో స్వస్తిక తన ప్రతిభను కనబరిచింది. అనంతరం కరాటే మాస్టర్ నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండి యుద్ధ విద్యలపై ప్రాధాన్యం సంపాదించాలని తెలిపారు. ఆత్మ రక్షణ కోసం కరాటే తప్పనిసరి అని వివరించారు. ప్రతి ఒక్కరూ యుద్ధ విద్యలపై ఆసక్తి కనపరచాలని అంతేకాకుండా తల్లిదండ్రుల సైతం విద్యార్థులను యుద్ధ విద్యల వైపు ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం విద్యార్థి తండ్రి శ్రీనివాస్ మాట్లాడుతూ నా కూతురును కరాటేలు ప్రోత్సహిస్తున్న మాస్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు సాయినాథ్, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

**- గాలి దుమారంతో విరిగిన చెట్లు..**
**- పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం..**



మాడ్గుల మార్చి 23(నిజం చెపుతాం): శనివారం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడ్గుల మండలంలో గతంలో ఎన్నడు లేని విధంగా గాలి దుమారంతో కురిసిన భారీ వర్షం వల్ల చేతికి వచ్చిన పంట చేలు నేలకొరగడంతో పాటు రోడ్డుపై చెట్లు విరిగి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంతో పాటు పలు గ్రామాలలో విద్యుత్ వైర్లు తెగి ఆదివారం మధ్యాహ్నం వరకు కరెంటు పునరుద్ధరణ కాక రైతన్నలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శనివారం సాయంత్రం ఈదురు గాలులతో పాటు కురిసిన వర్షం వల్ల మాడ్గుల మండలంలో కనీవిని ఎరగని రీతిలో సాగుచేసిన మక్కజొన్న పంట చేతికి వచ్చే దశలో నేలకు ఒరగడంతో రైతన్నలు లాభోదిబోమంటున్నారు. అప్పారెడ్డిపల్లి,నాగిళ్ల, జయరాం తండా,పకీర తండా తదితర గ్రామపంచాయతీలలో వడగళ్లతో వాన కురవడం వల్ల పొట్టకు వచ్చిన వరిచేలు దెబ్బతినడం వల్ల వరి పంట చేతికి వచ్చే అవకాశం లేదని రైతన్నలు వాపోతున్నారు. వ్యవసాయ అధికారులు సమగ్ర సర్వే చేసి పంట నష్టపోయిన రైతన్నల వివరాలను ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు. .హొమండలంలో అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకుంటాము.. బట్టు కిషన్ రెడ్డి..మాడ్గుల మండలంలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి రైతన్నలకు తీవ్ర నష్టం జరిగిందని దీనిపై మండల వ్యవసాయ అధికారులు పూర్తి విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఏఎంసి చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో వడగండ్ల వాన, ఈదురుగాళ్లతో కురిసిన వర్షానికి పలు గ్రామాలలో నష్టం వాటిలినందున వ్యవసాయ అధికారి ఏఈఓ లతో కలిసి రైతన్నల వివరాలు సేకరించి నివేదికలు రూపొందించి ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి రైతన్నలను ఆదుకునేందుకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారుహొ

## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

**- మొదట ఫ్యాన్ కు ఉరి వేసుకునే ప్రయత్నం**
**- ఆ తర్వాత హాస్టల్ బిల్డింగ్ పై నుండి కిందకు దూకిన యువకుడు..**



షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 23 రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఓల్డ్ హైవే సిఎంఆర్ షాపింగ్ మాల్ పక్కనే ఉన్న ప్రైవేట్ హాస్టల్ బిల్డింగులో ఉంటున్న ఓ ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి ఒడికట్టాడు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన చందు అనే విద్యార్థి ఇటీవలే ఇంటర్ పరీక్షలు రాశాడు. ఇదే హాస్టల్లో ఉంటున్న చందు పరీక్షలు అయిపోయాక హాస్టల్ లోనే ఉంటున్నట్లు తోటి విద్యార్థులు తెలిపారు. హాస్టల్ లో ఆదివారం తన గదిలో ఫ్యాన్ కు బెడ్ షిట్ తో ఉరివేసుకొనేందుకు ప్రయత్నించినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. ఆ తర్వాత ఏమైందో తెలియదు కానీ హాస్టల్ బిల్డింగ్ పై నుండి చందు కిందకు దూకేశాడు. అసలు ఎం జరిగింది అని హాస్టల్ వార్డెన్ తో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు...

## మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ జన్మదిన వేడుకలు...




గండిపేట్, 23 (నిజం చెపుతాం): మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదిన సందర్భంగా వారి నివాసంలో బిజెపి నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్వాన్ నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు కె. అర్పన్ కుమార్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహా కార్యదర్శి ప్రభు పూజారి, దేవర విద్యాసాగర్, అశ్విన్ కుమార్ తదితరులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## అందుగులలో వన మహోత్సవం



మాడ్గుల మార్చి 23 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని అందుగుల గ్రామంలో ఆదివారం గ్రామస్తులంతా కులమతాలకు అతీతంగా వన మహోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరు వ్యవసాయ పొలాలలోని చెట్ల కిందికి వెళ్ళి వంటలు వండి వనదేవతలకు ధూప దీప నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నట్టు ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మి రాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొన్నట్టు వారు తెలిపారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలలో ఎస్సీ సెల్ నాయకులు

మాడ్గుల మార్చి 23( నిజం చెపుతాం):ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం జన్మదిన వేడుకలకు రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పండి పెంటయ్య ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాల ఎస్సీ సెల్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గ్యార నరసింహ, రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పీ.హెచ్.డీ రీసెర్చ్ స్కాలర్ గా షేక్ రసూల్ మియా ఎంపిక



కోదాడ, మార్చి 23 (నిజం చెపుతాం)కోదాడ పట్టణానికి చెందిన షేక్ రసూల్ మియా తమిళనాడు చెన్నై నందుగల డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నిర్వహించిన ప్రవేశ పరీక్ష మరియు ఓరల్ ప్రంజంటేషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 4వ ర్యాంక్ సాధించి పీ.హెచ్.డీ సీటు సాధించారు. ఇప్పటికే ఫిజికల్ ఎడ్యుకేషన్ లో 129 రాంక్ సాధించి మాస్టర్ డిగ్రీ పూర్తి చేసి, జాతీయ స్థాయి స్విమ్మర్ గా, కబడ్డీ ప్లేయర్ గా రాణించి కోదాడ పట్టణ ప్రజల మన్ననలు పొందారు. ఎంజీఆర్ యూనివర్సిటికి చెందిన డాక్టర్. ఎం.మహాలింగం, ప్రొఫెసర్%ఢ% అడిషినల్ హెడ్ పర్యవేక్షణలో "శారీరక దృఢత్వంపై మెడిసిన్ బాల్ శిక్షణ మరియు అధిక-తీవ్రత విరామ శిక్షణ యొక్క వివిక్త మరియు మిశ్రమ ప్రభావాలు".సంబంధించి పరిశోధన చేయనున్నట్లు తెలిపారు. కో-గైడ్ గా హైదరాబాద్ సింబయోసిస్ యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.గోవిందస్వామి వ్యవహరిస్తారు అని, తనను పీ.హెచ్.డీ చేయమని ప్రోత్సహించిన అన్నయ్య డాక్టర్ హస్సన్ జాని కు మరియు కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా కామ్రేడ్ భగత్ సింగ్ 94వ వర్ధంతి...

**- సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల మార్చి 23 (నిజం చెపుతాం న్యూస్): దేశ స్వతంత్రం కోసం నవ్వుతూ ఉరికంబాలెక్కిన యువకిశోరాలు భగత్ సింగ్ రాజగురు సుఖదేవుల 94 వర్ధంతిని నేరేడుచర్ల సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది సిపిఎం సీనియర్ నాయకులు కుంకు తిరపతయ్య భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేశారు ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ మాట్లాడుతూ మా దేహం మొక్కలైన భరిస్తాం కానీ ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అంటూ నినదించిన గొప్ప స్వతంత్ర పోరాట యోధులు కామ్రేడ్ భగత్ సింగ్ అన్నారు ఈ దేశంలో దోపిడి శక్తుల పెత్తనం ఏ రూపంలో ఉన్న ఈ దేశ స్వతంత్రం సంపూర్ణం అయినది కాదు అన్నారు భగత్ సింగ్ చిన్నతనం నుండి దేశభక్తి కలిగి ఉన్నాడని అతని త్యాగం బ్రిటిష్ పాలన నుండి విముక్తి మాత్రమే కోరుకోలేదు అతను సామాజిక విప్లవాన్ని కోరుకున్నాడని ఇంకిలాబ్ జిందాబాద్ నినాదం ద్వారా సమాజంలో ఉన్న అన్ని రకాల అన్యాయాలను తుడిచి పెట్టాలని కోరుకున్నాడని అన్నారు సామాజిక సమానత్వం రాజకీయ నైతికత ప్రజల హక్కుల రక్షణ రక్షించే సంపూర్ణ స్వాతంత్రం కావాలని కోరుకున్నాడని పేద మధ్యతరగతులు తేడాలు లేకుండా కులం మతం ప్రాంతం బేధం లేని సమాజం కోసం ఆయన ప్రాణతాగం చేశాడని ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేసినప్పుడు మాత్రమే ఆయన ఘనమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామని అన్నారు సమాజంలో జరుగు




అన్యాయాలపై ఆందోళన పోరాటాలు నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు నీల రామ్మూర్తి కొండపల్లి వరలక్ష్మి పాతూరి శ్రీనివాసరావు ఎస్.కె ఆఫీస్ షర్ఫు శీను గుర్రం యేసు బొల్లెపల్లి శ్రీను కోదాటి సైదులు ఎస్.కె అబ్బాస్ పాల్గొన్నారు

# లక్ష్మీపురం మేజర్ కాలువకు గండి...



**- డ్రాపులను పలుగగొట్టిన రైతులు**

**- స్పందన లేని ఇరిగేషన్ అధికారులు**

గరిడేపల్లి మార్చి 23 (నిజం చెపుతాం)సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి వెళ్లే మేజర్ కాలువ డ్రాప్ ను కింది రైతులు పగలగొట్టడం జరిగింది. వివరాల్లోకి వెళితే సర్వారం మేజర్ కాలువ నుండి లక్ష్మీపురం పంట పొలాలకు వెళ్లే కాలువ ద్వారా అప్పన్నపేట సుభాష్ నగర్ అప్పిరెడ్డి గూడెం లక్ష్మీపురం గ్రామాల రైతులు పంట పొలాలకు సాగునీరు అందిస్తున్నారు. ఈ మేజర్ కాలువ చుట్ట చివరకు నీళ్లు రావడంలేదని అని పంటలు ఎండిపోతున్న ఇరిగేషన్ అధికారులు స్పందించడం లేదు రైతులు డ్రాప్ ను పూర్తిగా అనగా ఒక అడుగు మేర పగలకొట్టడం జరిగిందని. దీనిపై ఇరిగేషన్ అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు .

# యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలి 94వ వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయండి...

**- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి డి ఎస్ యు)**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 23 (నిజం చెపుతాం)భారతదేశ స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి వారోత్సవాలను మార్చి 23 నుండి 30 వరకు జరపాలని, నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎస్టి బాలుర కళాశాల హాస్టల్ వసతి గృహం లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నీవాళ్ల అర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు నిర్మల్ జిల్లా అధ్యక్షులు సింగారి వెంకటేష్ మాట్లాడుతూ... మన దేశ భవిష్యత్తును కాపాడుకోవడం కోసం దేశంలో ఉన్న విద్యార్థులు, యువకులు విప్లవ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల పోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా మరో స్వతంత్ర పోరాటానికి యువతీ, యువకులు, ప్రజలు




సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ మతోన్మాద ఫాసిస్టు భావజాలాన్ని ప్రతి మనిషిలో చొప్పించడం కోసం బలవంతపు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మతోన్మాద ఫాసిస్టు భావజాలానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రతి మనిషిని అణిచివేస్తున్నారు. దేశంలో ప్రజలను కాపాడాల్సిన ప్రభుత్వాలు, పాలకులు, రక్షణ బలగాలు నక్సలిజం పేరుతో ప్రజలను, ఆదివాసీలను, విద్యార్థులను, యువకులను, మేధావులను సైతం సంవత్సరాల తరబడి జైల్లో నిర్బంధిస్తూ, బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో నిత్యం మారణ హోమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ మతోన్మాద ఫాసిస్టు బిజెపి ప్రభుత్వం, మోడీ అమిత్ షా ద్వయం సాగిస్తున్న మారణకాండ కు వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఈ దోపిడీ వ్యవస్థను కూల్చివేయడానికి సిద్ధపడాలని అన్నారు. అదే పోరాట స్ఫూర్తితో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి వారోత్సవాలను ఈ నెల 23 నుండి 30 వరకు గ్రామ గ్రామాన జరపాలని భగత్ సింగ్ అందించిన వారసత్వంలో దేశ రక్షణకై పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు తరుణ్, సంతోష్, ఆదికేశవ, రామ నాయుడు, కళ్యాణ్, కిషోర్,శివ, సురేష్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలు సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడాలి

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కె రాజన్న**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 23 (నిజం చెపుతాం)నిర్మల్ లో షహీద్ భగత్ సింగ్ 94వ వర్ధంతి జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ, టి యు సి ఐ, పి ఓ డబ్ల్యు, ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ విగ్రహానికి పార్టీ జిల్లా కార్యదర్శి కె రాజన్న, టి యు సి ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బక్కన్న, రామలక్ష్మణ్ .ఎస్ గంగన్న, ఎండిగఫూర్, (పి ఓ డబ్ల్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి కె లక్ష్మి, నాయకు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కె రాజన్న,మాట్లాడుతూ,1931మార్చ్ 23 న భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులను ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వంకి వ్యతిరేకంగా బానిసత్వం నుండి స్వేచ్ఛ స్వతంత్ర%శీ% కోసం పోరాడినందుకే ఉరి తీసింది.15 ఆగస్టు 1947లోఅధికార మార్పిడి జరిగింది. 78ఏళ్ళు నిండిన మన దేశ స్వతంత్రం దేశంలో సగటు మనిషి జీవితంలో వెలుగుమార్పు రాలేదన్నారు షహీద్ భగత్ సింగ్ కలలుగన్న సమానత్వం సిద్ధించలేదు అన్నారు ఒక మనిషిని వేరొక మనిషి దోపిడి చేయడంభగత్ సింగ్ నిరసించారు దేశ స్వతంత్రం కోసం కుల మతాల అతీతంగా హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ జై జవాన్ జై కిసాన్ అంటూ దేశభక్తితోపోరాడి ప్రాణం త్యాగం చేశారన్నారు. బ్రిటిష్ వాడు దేశాన్ని విభజించి పాలించాడు వాడి వన్నాంలో వచ్చినవే ముస్లింలీగు, హిందూ మహాసభలు మతాల మధ్య చిచ్చు రేపారు బ్రిటిష్ వారు లాభపడ్డారు. నేడు ప్రభుత్వాలే మతం నీ రాజకీయాల్లోకి చప్పించి ఆయుధంగా వాడుకుంటున్నది. లౌకికం రాజ్యాంగ హక్కులను కాల రాస్తున్నది ప్రశ్నించే వారిని గొంతు నొక్కి వేస్తున్నాయి. మతోన్మాదం ప్రజల ఐక్యతకు మత సామరస్యాన్ని భంగం కలిగిస్తుంది. దేశంలోని విద్యార్థి యువజన, మహిళల, రైతుల, కూలీల నిరుద్యోగుల వలస కూలీల మరణాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పేదరికం దరిద్రం నిరుద్యోగ సైన్యం పెరుగుతున్నది దేశ సంపద కొద్ది మంది చేతుల్లోకి 1% ఇంకా ఉన్న బిలియన్ ఇయర్స్ చేతుల్లోకి 40 శాతం పోతున్నది . ఆదాని అంబానీ దేశ సంస్థలన్నీటిని కారు చేయక గా కొంటున్నారు తిరిగి కార్పొరేట్ లో ధనవంతులకే 14 లక్షల కోట్ల రైతులు కల్పించడం ఎంతవరకు సబని ప్రశ్నించారు.దేశంలో అవినీతి పక్షపాతం పెంచ దోపిడి నిత్యావసర సరుకుల ధరలు గణనీయంగా



పెరిగిపో పోతూనే ఉన్నాయి యువత దేశభక్తితో చైతన్యవంతంగా దేశ సంపదను కొల్లగొట్టుతున్న వారికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో (టి యు సి ఐ) (పి ఓ డబ్ల్యు)నాయకులు గంగామణి .విజయలక్ష్మి. కవిత. చిట్టి.లలిత.కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి




నిర్మల్ జిల్లా బ్యూరో, మార్చి 23(నిజం చెపుతాం).కరీంనగర్ లో జరిగిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్ర కార్యనిర్వాహక వర్గ సమావేశంలో ఇటీవల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన మల్క కొమరయ్య కి తపస్ నిర్మల్ జిల్లా పక్షాన సన్మానించడం జరిగింది. అనంతరం అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.ఇందులో తపస్ నిర్మల్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నవీన్ కుమార్,సుదర్శన్,జిల్లా నాయకులు జి.రాజేశ్వర్,ఆర్.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ని నిర్మల్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి విన్నర్స్ పాఠశాలపై పోరాడుతాం టీజీవిపి

**- భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన- టీజీవీపీ**


**- టీజీవిపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కొట్టురి ప్రవీణ్ కుమార్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 23 (నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లా కేంద్రంలో 94 వర్ధంతి సందర్భంగా ఆదివారం తెలంగాణ విద్యార్థి పరిషత్ ( టీజీవీపీ) నాయకులు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ కొట్టురి ప్రవీణ్ కుమార్ మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర సమరయోధుడు మరియు ప్రఖ్యాత ఉద్యమకారుడు అని, ఈయన 28 సెప్టెంబర్ 1907లో లాయర్ జిల్లా బంగా గ్రామంలో సర్దార్ కిషన్ సింగ్, విద్యావతి అనే దంపతులకు జన్మించడన్నారు. భారత్లో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో భగత్ సింగ్ జన్మించాడని, యుక్త వయసులోనే సామ్యవాదమునకు ఆకర్షితుడయ్యాడన్నారు. భగత్ సింగ్ తన మూడేళ్ల వయసులో తండ్రితో కలిసి పొలానికి వెళ్లడం జరిగిందని, అక్కడ భగత్ సింగ్ ఆడుకుంటూ చిన్న చిన్న గడ్డిపరకలు నాటేవాడని, దాన్ని చూసి తండ్రి ఎందుకు నాన్న గడ్డిపరకలు నాటుతున్నావని అడిగితే అప్పుడు భగత్ సింగ్ తుపాకులు నాటుతున్న, చెట్లు పెరిగి, తుపాకులు మొలుస్తాయి నాన్న అని సమాధానం చెప్పాడు అన్నారు. అందువలన భగత్ అంటే విప్లవం అని అర్థమని, విప్లవం వర్థిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగ్ అని చెప్పారు. అలాగే భారత, బ్రిటన్ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ 64 రోజులు దీక్ష చేపట్టడం ద్వారా ప్రజల నుండి విపరీతమైన మద్దతును కూడ కట్టుకున్నాడని అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు లాల లజపతిరాయ్ హత్య నేపథ్యంలో ఒక పోలీసు అధికారుల్ని చంపడం వలన భగత్ సింగ్ ను ఉరి శిక్ష విధించడం జరిగిందని, అయినా భగత్ సింగ్ భయపడకుండా ఉరికోయను ముద్దాడుతూ 23 మార్చి 1931 లో మరణించడం జరిగిందన్నారు. అలాగే భగత్ సింగ్ ఆశయాలను, ఆలోచనలను స్ఫూర్తిగా విద్యార్థి యువత తీసుకోవాలని ఈ కార్యక్రమంలో టీజీవీపీ నాయకులు తదితర నాయకులు పాల్గొనడం జరిగింది




# భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోండి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 23 (నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల్ కాల్వ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ వెనుక భాగంలో గల సర్వే నంబర్ 1032/39 గల సర్వే



నంబర్ కబ్జాకు గురైంది అని గాండ్ల కళావతి పేర్కొన్నారు మా యొక్క తండ్రి గాండ్ల నర్సాగౌడ్ గత 19/11/2019 నాడు మరణించాడు తాను మరణించిన తర్వాత ఈ యొక్క సర్వే నంబర్ నాకు మా యొక్క కుటుంబ అనువంశికరణంగా నా యొక్క తండ్రి నుంచి నాకు గత 18/02/2020 వచ్చిందని తెలిపారు కాకపోతే ఈ యొక్క సర్వే నంబర్ నిర్మల్ కు చెందిన గన్నవరం సూర్య %ం%% కబ్జా చేశారని వాపోయారు ఈ యొక్క భూమిని గన్నవరం సూర్య పై ఎక్కించిన ఎమ్మార్వో ని కూడా సస్పెండ్ చేయాలని తెలిపారు దయచేసి మా యొక్క భూమి మాకు తిరిగి ఇప్పించాలని ఎమ్మార్వో ని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో ఆమీద రామ్ రెడ్డి లోలం రాజు విట్టల్ తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రీల శిక్షణ



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 23 ( నిజం చెపుతాం)హౌసింగ్ డిపార్ట్మెంట్ మరియు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం నిర్మల్ జిల్లాలోని వివిధ మండలాల నుండి ఎంపిక చేసిన తాపీ మేస్త్రీల ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం స్థానిక నిర్మల్ లోని ఎన్టీఆర్ స్టేడియం బిల్డింగ్ లో ఆదివారం తో ముగిసింది మేస్త్రీలతో కలిసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించిన ముగ్గులను మరియు మోడల్ హౌస్ నిర్మాణానికి సంబంధించి నేర్చుకున్న మెలకువలను హౌసింగ్ పీడీ కె రాజేశ్వర్ గారు అడిగి తెలుసుకున్నారు. శిక్షణ పొందిన మేస్త్రీలు కూడా ఈ శిక్షణ తమకు ఇళ్ల నిర్మాణం చేపట్టే క్రమంలో ఎంతగానో దోహదపడుతుందని తమకు తెలువని అనేక విషయాలను ఇక్కడ నేర్చుకున్నామని తెలియ చేశారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఐదు లక్షల రూపాయ లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతుందన్నారు ఇప్పటికే గ్రామాల్లో ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తున్నామన్నారు జిల్లాలో సరైన నివాసం లేనటువంటి అర్హులైన నిరుపేద ప్రజలకు ఇంటిని నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని తక్కువ ఖర్చుతో నాణ్యతా ప్రమాణాలతో నిర్మించి ఇవ్వడానికి మేస్త్రీల ప్రాముఖ్యత చాలా ముఖ్యమని నైపుణ్యం కలిగిన మేస్త్రీల కొరత ఉందని ఈ శిక్షణ ఇండ్ల నిర్మాణం కోసం ఎంతగానో ఉపయోగపడుతుందని సూచించారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ కె రాజేశ్వర్ మరియు న్యాక్ శిక్షకులు ఎం మహేష్ కుమార్ శిక్షణ పొందిన మేస్త్రిలు పాల్గొన్నారు

# మంత్రి సీతక్క చొరవతో అభివృద్ధి పథం లో బోథ్ నియోజకవర్గం



తలమడుగు మర్చి 23 ( నిజం చెపుతాం) : తలమడుగు మండలము లోని పలు గ్రామాల్లో ఆదివారం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ సీసీ రోడ్ల నిర్మాణనికి పూజలు చేసి పనులు మొదలు పెట్టడం జరిగింది ఈజీయస్ మరియియస్సి సబ్ ప్లాన్ నిధులతో పల్లి బి గ్రామాములో 6 లక్షల 50 వేల రూపాయల సిసి రోడ్ పనులకు ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద మంజూరైన 4 లక్షల సీసీ రోడ్డు పనులకు మరియు లచ్చంపూర్ గ్రామాములో 3 లక్షల సీసీ రోడ్డు పనులకు మరియు తలమడుగు మండల కేంద్రము లో 8 లక్షల సీసీ రోడ్డు పనుల కు పూజలు చేసి మొదలు పెట్టడం జరిగింది వారు మాట్లాడుతూ తలమడుగు మండలానికి అత్యధికంగా 2 కోట్ల రూపాయల ఈజీయస్ నిధులు ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద 1 కోటి రూపాయల నిధులు మొత్తం 3 కోట్ల రూపాయల విలువ గల సిసి రోడ్లకు మంత్రి సీతక్క సాకారంతో మంజూరు చేయించడం జరిగిందని భవిష్యత్తులో కూడా తలమడుగు మండలాన్ని అన్ని రకాల అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి మాజీ ఎంపీపీ కళ్యాణ%శీ% లక్ష్మి రాజేశ్వర్ బోథ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి మాజీ ఎంపీటీసీలు సోమన్న వెంకన్న యాదవ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నాల సాయికిరన్,మాముల్ల గంగన్న మహేందర్ రెడ్డి, రావుల నారాయణ తదితరులు

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తాగునీటి సమస్యలను పరిష్కరించండి

### – రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్ జాదవ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 23 (నిజం చెపుతాం)అదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో ఏజెన్సీ ఏరియాలో గిరిజన ప్రాంతంలో గిరిజన వాసులకు తాగునీటి కటకటలో నేటితో కూడా సంధిస్తూనే ఉన్నాయి. దానిని రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ దృష్టిలో పెట్టుకొని ఎట్టి పరిస్థితిలో ఈరోజు గిరిజన తండా వాసులు గాని మరి ఎన్నో మార్పుల చిన్నచిన్న ప్రాంతాల్లో కూడా నీటితో కటకటలాడుతూనే నేటి కూడా మారం రగుతున్నాయి మరి ఇప్పటివరకైనా స్థానిక ప్రజాప్రతినిలు గాని ఎవరు గాని చూచి చూడనట్టుగానే దాన్ని లెక్కచేయకుండా వదిలేసి పోతున్నారు దయచేసి ఇప్పటికైనా మన పాలకులు దానిపై ఒక చెవిపెట్టి నేటి వరకు ఉన్నటువంటి నీటి సమస్యను దాహార్తిని చీల్చి మరి గిరిజన గూడాలలో వారికి దాహార్తిని తీసినట్లైతే మనకు ప్రభుత్వపరంగా చాలా సభ్యత్వం ఉంటుందని మేమందరం కోరుచున్నాము మరి ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో నీటితో చాలా ప్రజలు కటకటలాడుతూనే ఉన్నారు దయచేసి దాన్ని గమనించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తగు నిబంధన ప్రకారం ఎన్నో స్కీములు ఉన్నాయి. ఎటువంటి స్కీములు కూడా లెక్కచేయకుండా మరి నేటి వరకు కూడా స్వాతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అయినా మారుమూర గ్రామ ప్రాంతాల నుండి తండావాసులు తండాలని ఉన్నారు వెలుగులోకి రాలేదు కాబట్టి వెలుగులోకి వచ్చినట్టు కనీస ఎండాకాలంలో అయినా దాహార్తి తీర్చి ఆదుకోవాలని బంజారా యువ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్ జాదవ్ ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు లంబాడి హక్కుల పోరాట సమితి ఆర్ఆర్ నాయక్ తెలపడం జరిగింది

# కాలుష్య నివారణకు ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ

**- రాష్ట్రవ్యాప్తంగా రవాణా కార్యాలయాల్లో ట్రాఫిక్ అవగాహన పార్కులు**

**- నూతన స్క్రాప్ పాలసీ ద్వారా రాయితీలు**

**- కాలుష్య నివారణకు ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ**

**- రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



కరీంనగర్ మార్చి 23: రాష్ట్రంలో ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, నూతన స్క్రాప్ పాలసీ, ఎలక్ట్రిక్ వెహికల్ విధానం, ట్రాఫిక్ అవగాహన పార్కుల నిర్మాణం వంటివి ఇందులో భాగమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.తిమ్మాపూర్ లోని రవాణా శాఖ కార్యాలయ ప్రాంగణంలో జువ్వాడి చొక్కారావు ట్రాఫిక్ అవగాహన పార్కును మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఇక్కడ రూ. 8 కోట్లతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రవాణా కార్యాలయాల్లో ట్రాఫిక్ అవగాహన పార్కులను ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ఈ పార్కుల వల్ల విద్యార్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకొని భవిష్యత్తులో ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని అన్నారు. ఏఐ టెక్నాలజీ ద్వారా వాహనాల ఫిట్నెస్ ను నిర్ధారించేందుకు గాను ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మొట్టమొదటిగా కరీంనగర్ లోనే ఈ ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ నిర్మాణానికి ప్రారంభోత్సవం జరిగిందని అన్నారు. నూతన స్క్రాప్ పాలసీ విధానం ద్వారా 15 సంవత్సరాలు దాటిన వాహనాల స్థానంలో కొత్త వాహనాలు కొనుగోలు చేస్తే రాయితీ ఇస్తామని తెలిపారు. కాలుష్య నివారణకు దేశంలోనే మొదటిసారిగా ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీని తీసుకొచ్చామని అన్నారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వానికి రూ. 142 కోట్ల నష్టం వచ్చిందని, అయినప్పటికీ రాష్ట్రంలో కాలుష్య నివారణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రవాణా శాఖలో ఏఎంవిఐ పోస్టులు భర్తీ చేశామని అన్నారు. ప్రజలను ప్రమాదాల నుండి రక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అయినప్పటికీ ప్రజల్లోనూ ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన ఉండాలని, అందరూ నిబంధనలను పాటించాలని, తద్వారా ప్రమాదాల నివారించవచ్చని అన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తిమ్మాపూర్ లోని ట్రాఫిక్ పార్క్ విద్యార్థులందరూ సందర్శించి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాల విద్యార్థి ఈ పార్కును సందర్శించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణలో ప్రమాదాల నివారణకు ప్రభుత్వం అనేక రోడ్డు భద్రతా చర్యలను తీసుకుంటున్నదని గుర్తు చేశారు. రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం రవాణా శాఖకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ అవగాహన పార్కులు, ఆటోమేటెడ్ టెస్టింగ్ మిషన్లను నిర్మిస్తోందని అన్నారు. ఏఎంవిఐ పోస్టులు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ పోస్టులను ఇదివరకే భర్తీ చేసిందని తెలిపారు. కాలుష్య నివారణకు ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీని ప్రవేశపెట్టిందని అన్నారు. జిల్లాలో రోడ్ సేఫ్టీ క్లబ్బులను ప్రారంభించి ఎన్జీవోలు, వాలంటీర్ల ద్వారా విద్యార్థులకు రోడ్ సేఫ్టీ విధానంపై అవగాహన కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఇప్పటికే 15 స్కూళ్లకు చెందిన విద్యార్థులు ట్రాఫిక్ అవగాహన పార్కును సందర్శించారని తెలిపారు. తదుపరి విద్యా సంవత్సరంలో అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులను ఈ పార్కు సందర్శించేలా చూస్తామని అన్నారు. పాత వెహికల్ ఫిట్నెస్ క్షుణ్ణంగా పరీక్షించేందుకు నూతన టెక్నాలజీ తో ప్రవేశపెట్టిన ఆటోమేటెడ్ టెస్టింగ్ మిషన్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తిమ్మాపూర్ లో ఏర్పాటు చేయబోయే ఈ టెస్టింగ్ మిషన్ ను ద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉందని అన్నారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్లే 90 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. పిల్లలు



విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ట్రాఫిక్ పార్కులు అందుకు ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా రవాణా శాఖ, రాపిడో సంస్థ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. అతకుముందు ట్రాఫిక్ పార్క్ ను సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ఇక్కడ ట్రాఫిక్ అవగాహనకు ఏర్పాటు చేసిన పాము నిచ్చెన ఆటను ఆడారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సంయుక్త ట్రాన్స్పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, జిల్లా రవాణా కమిషనర్ పురుషోత్తం, డిటిఓ చక్రవర్తి, ఆఫ్రిన్ సిద్ధిఖి, రోడ్లు భవనాల శాఖ ఎస్ఇ మహేశ్వర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ దొంగ నోట్లను ముద్రించింది...

**- దేశ జీడీపీకి, డీలిమిటేషన్ కు ఏం సంబంధం?**

**- తెలంగాణ జీడీపీలో ఆదిలాబాద్, ములుగు, ఆసిఫాబాద్ వెనకబడి ఉంటే... వాటా అక్కర్లేదా?**

**- లిక్కర్ దొంగలంతా ఒకే చోట జమై మోదీపై దక్షిణాది పేరుతో డ్రామాలాడుతున్నరు**

**- 6 గ్యారంటీలపై ప్రజలను మోసం చేశారు**

**- మీ ఉద్యోగాలు పోతే... బీజేపీ టిక్కెట్లిచ్చి గెలిపించుకుంటాం**

**- కరీంనగర్ లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...**

**- సంజయ్ ఆధ్వర్యంలో బీజేపీ ఎమ్మెల్సీలను ఘనంగా సన్మానించిన తపస్**

కరీంనగర్ మార్చి 23:కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. “స్టాలిన్ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఆల్రెడీ లిక్కర్ స్కాం చేసి జైలుకు పోయింది. వీళ్లంతా కలిసి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతూ మోదీ ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నారు”అని దుయ్యబట్టారు. వాళ్లంతా దేశ జీడీపీకి, పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి లింకు పెట్టడంపై మండిపడ్డారు. “నిన్న చెన్నైయ్ లో స్టాలిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లిక్కర్ దొంగల ముఠా ఒకే చోట సమావేశమై విచిత్రమైన తీర్మానం చేశారు. దేశ జీడీపీలో దక్షిణాది వాటా 36 శాతం ఉన్నందున పార్లమెంట్ లో కూడా దక్షిణాదికి 36 శాతందాకా వాటా ఇవ్వాలని అడుగుతున్నరు. ఇదేం విచిత్రం? దేశ జీడీపీకి పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి సంబంధమేంది? అట్లనుకుంటే తెలంగాణ జీడీపీ లో వెనుకబడ్డ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, ములుగు వంటి జిల్లాల ప్రాతినిధ్యం చాలా తక్కువ. అంత మాత్రాన అసెంబ్లీలో వాటికి ప్రాతినిధ్యం ఉండకూడదా? ఇదెక్కడికి దిక్కుమాలిన ప్రతిపాదన? దక్షిణాది పేరుతో రాజకీయాలు చేస్తూ డీలిమిటేషన్ ను అడ్డుకునే కుట్రలు చేయడమేంది?” అని ఫైర్ అయ్యారు.ఆదివారం మధ్యాహ్నం కరీంనగర్ లోని శుభం గార్డెన్ లో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి సంజయ్ హాజరై ప్రసంగించారు.టీచర్ల దమ్మేందో, తపస్ అనే ఉపాధ్యాయ సంఘం తలుచుకుంటే ఏమైతదో మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చూపించారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులారా.... మీరంతా ఏ సంఘంవైపు చూడకండి. జాతీయవాద భావజాలం, టీచర్ల కోసం కొట్లాడే ఏకైక సంఘం తపస్. ఆ సంఘంలోనే చేరాలని కోరుతున్నా. మీకోసం కొట్లాడేది, దెబ్బలు తినేది, జైలుకు కూడా పోయేందుకు వెనుకాడని నాయకులు తపస్ మాత్రమే. అందుకే తపస్ బలపర్చిన అభ్యర్థి మల్క కొమరయ్యకు టిక్కెట్ ఇప్పించి సునాయాసంగా గెలిపించింది. తపస్ ను రాష్ట్రంలో నెంబర్ వన్ సంఘంగా మార్చి తీరుతాం.తెలంగాణ సాధనలో టీచర్ల, ఉద్యోగుల పాత్ర మరువలేం. 42 రోజుల సకల జనుల సమ్మె చేసి తెగించి కొట్లాడి రాష్ట్రం సాధించుకున్నరు. కానీ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనతో తెలంగాణ అప్పుల పాలైంది. కేసీఆర్ కుటుంబ పాలనతో సర్వ నాశనమైంది. గతంలో కేసీఆర్ మనుషులు బీదర్ లో ఒక ప్రింటింగ్ ప్రెస్ లో దొంగ నోట్లు ముద్రించారు. ఆ ప్రింటింగ్ ప్రెస్ ను మూసివేసేందుకు మన రాష్ట్ర పోలీసులు వెళితే... ఒత్తిడి తెచ్చి అక్కడికి వెళ్లకుండా చేశారు.ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో పంచిన నోట్లన్నీ దొంగ నోట్లే. బీఆర్ఎస్ పాలన పీడ విరగడ కావాలని ఆ పార్టీని ఓడించి కాంగ్రెస్ కు అధికారం అప్పగిస్తే ఏం ఒరిగింది? కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల్లో మునిగిపోయిందని చెప్పిన రేవంత్ రెడ్డి అయినప్పటికీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను తీర్చడంతోపాటు 6 గ్యారంటీలను కూడా అమలు చేసి తీరుతామని ప్రకటించారు. కానీ ఏమైంది? 15 నెలలుగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా వంచిస్తూనే ఉన్నడు. విద్యాశాఖకు అసలు మంత్రి కూడా లేదు. ఆయనే ఆ శాఖ మంత్రిగా ఉన్నా టీచర్లకు ఒరిగిందేమీ లేదు. కేంద్రం ప్రతి 6 నెలలకు ఒకసారి డీఏ ఇస్తోంది... నిత్యం మోదీపై విషం కక్కే కాంగ్రెస్ ప్రభుత్వం 5 డీఏలు ఎందుకు పెండింగ్ లో పెట్టారు? మరో 3 నెలలైతే జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. టీచర్ల, ఉద్యోగుల పెండింగ్ బిల్స్ మొత్తం రూ.8వేల కోట్లు. అట్లాగే రిటైర్డ్ మెంట్ బెన్ పిట్స్ బకాయిలు రూ.11 వేల కోట్లు. వీళ్లకు పైసలు ఇవ్వమంటే డబ్బుల్లేవని చెబుతున్న ప్రభుత్వం 18 శాతం కమీషన్ ఇస్తే మాత్రం కాంట్రాక్టర్లకు బిల్స్ క్లియర్ చేస్తోంది. ఆరోగ్య శ్రీ బకాయిలు ఇవ్వడం లేదు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలివ్వడం లేదు. కేజీబీవీ టీచర్ల బాధలు వర్ణణాతీం. ఈ సమస్యను పరిష్కరించాలని విద్యాశాఖ అధికారి యోగితారాణాకు నేనే ఫోన్ చేసిన. ఆ సమస్య పరిష్కారం కోసం క్రుషి చేస్తా.టీచర్లను, తపస్ నాయకులను నేను కోరేదొక్కటే... సమస్యలపై పోరాడండి. తపస్ తల్చుకుంటే విద్యాశాఖను సమూలంగా ప్రక్షాళన కావాలి. టీచర్ల సమస్యలు పరిష్కారం కావాలే. ప్రభుత్వం ఉద్యోగం నుండి తీసేస్తదనే భయం మీకు వద్దు. మిమ్ముల్ని కాపాడుకునే బాధ్యత మాది. ఎందుకంటే విద్యా శాఖను అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టి తుపాకీ రాజ్యం తేవాలని కాంగ్రెస్ భావిస్తోంది. మోదీ ప్రభుత్వం విద్యార్థులకు కలం అందించి మహానుభావులుగా తీర్చిదిద్దాలని చూస్తుంటే... కాంగ్రెస్ అందుకు భిన్నంగా పాఠ్యపుస్తకాల్లో అర్బన్ నక్సల్స్ భావజాలాన్ని జొప్పించి తుపాకీ రాజ్యం కోసం



కుట్రలు చేస్తుంటే సమాజానికి ఏ సందేశం పంపినట్లు? అసలు ఏ ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి అర్బన్ నక్సల్స్ ను విద్యా కమిషన్ లో నియమించారో సమాధానం చెప్పాలి. ఈ విధానాన్ని తపస్ కచ్చితంగా వ్యతిరేకించి ఉద్యమం ప్రారంభించాలి. 317 జీవోసహా టీచర్ల సమస్యలపై నిరంతరం పోరాడి జైలుకు పోయింది బీజేపీయే. ప్రజల కోసం కొట్లాడితే నాపై 109 కేసులు పెట్టారు. తపస్ నాయకులు కూడా టీచర్ల సమస్యలపై, ప్రజల కోసం పోరాడండి. ఉద్యోగం కోల్పోతే వాళ్లకే భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకుంటాం. ఎందుకంటే ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమనే తేలిపోయింది. ఎందుకంటే కాంగ్రెస్ చేసిన మోసాలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. నిన్న అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో రుణమాఫీని పూర్తిగా అమలు చేసినట్లు ప్రకటించారు. ఇది చూసి ఇంత మోసమా? అంటూ రైతులంతా కాంగ్రెస్ ను బండబూతులు తిడుతున్నరు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2 లక్షల రుణమాఫీ అర్హుల జాబితా 42 లక్షలు. వీరందరికీ రుణమాఫీ కావాలంటే 31 వేల కోట్ల రూపాయలు కావాలి. కానీ ఇప్పటి వరకు 25 లక్షల 35 వేల మందికి 20 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారు. మరి మిగిలిన 16 లక్షల 65 వేల మంది పరిస్థితి ఏంది? వీళ్లకు రుణమాఫీ కావాలంటే రూ.10 వేల కోట్లు కావాలి. కానీ వీళ్లకు నయాపైసా చెల్లించకుండా రుణమాఫీ పూర్తయిందని అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించడం సిగ్గు చేటు. లక్షల మంది రైతులను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర్లో పడ్డాయి. ఒకవైపు రాష్ట్రంలో సాగు నీరందక రైతులు 10 లక్షలకుపైగా పంట నష్టపోయిర్రు. నిన్న, మొన్న కురిసిన అకాల వర్షాలతో మళ్లీ పంట దెబ్బతిన్నది. ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద రోగులు ట్రీట్ మెంట్ కు నోచుకోవడం లేదు. పెండింగ్ లో ఉన్న వేల కోట్ల రూపాయల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు చదువుకు దూరమైతున్నరు. కాలేజీలు మూతపడుతున్నయి. పెండింగ్ బిల్స్ చెల్లించకపోవడంతో వేలాది మంది మాజీ సర్పంచులు అప్పులపాలై బజారునపడ్డరు. చాలీచాలని వేతనాలతో అంగన్ వాడీలు, ఆశావర్కర్లు రోడ్లపై ధర్నా చేస్తూ ఆర్తనాదాలు చేస్తున్నరు. ఉద్యోగాలు రాక లక్షల మంది నిరుద్యోగులు అరిగోస పడుతున్నరు. పీఆర్సీ అమలుకాక, 5 డీఏలు అందక, దాచుకున్న జీపీఎఫ్ పైసలందక లక్షలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు బాధపడుతున్నరు. రిటైర్డ్ మెంట్ బకాయిలు చెల్లించక, పెన్షనర్ల సమస్యను పరిష్కరించకపోవడంతో వృద్ధాప్యంలో మాకెందుకీ గోస అంటూ పెన్షనర్లు కన్నీళ్లు కారుస్తున్నరు...రాష్ట్రంలో ఇన్ని సమస్యలుంటే ఇవేమీ పట్టని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు చెట్టాపట్టాలేసుకుని చెన్నై పోయి డీలిమిటేషన్ పేరుతో రాజకీయాలు చేస్తారా? మోదీ ప్రభుత్వంపై విషం కక్కడం తప్ప ప్రజలుకు ఈరెండు పార్టీలు చేస్తున్నదేమిటి?. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కర్రుకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు.